


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

ఖమ్మం

శనివారం 12 ఆగస్టు 2017

నిర్లక్ష్యమేల?

- ఎరువుల కొనుగోలుకు ఆధార్ అనుసంధానం ఎప్పుడో?
- నేటికీ ప్రారంభం కాని ప్రక్రియ
- ఖరీఫ్ నుంచి అమలుపై సందిగ్ధం
- ప్రశ్నార్థకంగా ఆన్‌లైన్ విధానంలో పంపిణీ





ఎరువుల విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలకు చెక్‌పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఉపక్రమించింది. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలను భాగస్వామ్యం చేస్తూ.. కార్యక్రమ విజయవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా రైతుల ఆధార్ వివరాలను అనుసంధానం చేయాలి. కానీ నేటికి ఒక్క రైతు ఆధార్ కూడా అనుసంధానం చేయకపోవడం గమనార్హం. గత నెలాఖరుకే ఈ ప్రక్రియ పూర్తిచేయాల్సి ఉన్నా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో... ఈ ఖరీఫ్ నుంచి ప్రారంభించాలనుకున్న ఎరువుల ఆన్‌లైన్ అమ్మకాలపై సందిగ్ధం ఏర్పడింది.

-ఆంధ్రజ్యోతి, ఖమ్మం

11



తిరంగా స్ఫూర్తి...

స్వాతంత్ర్యస్ఫూర్తిని చాటుతూ తల్లాడలో 350 అడుగుల పొడవైన జాతీయ పతాకంతో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నాహకంగా దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్, ఐడియా సేవాసంస్థ ఆధ్వర్యంలో కోటగిరి సీతమ్మ మెమోరియల్ కళాశాల, బాలభారతి విద్యార్థులు శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. -తల్లాడ



రిటైల్ దుకాణాల్లో

రేషన్ బియ్యం...

- సన్నరకం పేరుతో విక్రయాలు
- కల్లూరు నుంచి భారీగా దిగుమతి...
- సత్తుపల్లి ప్రాంతంలో యథేచ్ఛగా దందా

11



ఓ రిటైల్ దుకాణంలో అమ్మకానికి ఉంచిన బియ్యం

సర్కారు బడే

ఉత్తమం

- బాలకార్మిక వ్యవస్థ దేశప్రగతికి గొడ్డలిపెట్టు
- రామన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా
- కొత్తగూడెంలో పర్యటన



16



వర్షాకాలం.. మీ బైకు భద్రం!

○ కొద్ది పాటి జాగ్రత్త చర్యలు పాటిస్తే మేలు

చినుకుపడితే చిత్తడయ్యే రోడ్లు.. అడుగడుగునా బురద, గోతులు.. వర్షాకాలం వచ్చిందంటే చాలు ద్విచక్రవాహనాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. నిండా బురదతో అధ్వానంగా తయారవుతాయి. చాలా మంది ఆ బురదను తేలిగ్గా తీసుకుంటారు. కానీ ఇది సరికాదంటున్నారు మన మెకానిక్‌లు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఎక్కువ కాలం మన్నుతాయని చెబుతున్నారు.

ఖమ్మం

● ఇంజిన్ జర భద్రం...

ఏ వాహనానికైనా ఇంజిన్ గుండెకాయలాంటిది. ఇది దెబ్బతింటే వేలకు వేలు పెట్టాల్సిందే! వర్షాలతో రోడ్లపై పెద్ద మొత్తంలో నీరు నిల్వడం సహజం. అందులోంచి దూసుకుపోయినప్పుడు సైలెన్సర్‌లోకి నీరు చేరుతుంది. వెంటనే ప్రభా వం చూపకున్నా రెండు రోజుల తర్వాత గరగర శబ్దం మొదలై, ఆ ప్రభావం ఇంజిన్‌పై పడు తుంది. నీటిలో తడిచి ఆయిల్‌సీల్స్ సహా పలు విడిభాగాలు దెబ్బతింటాయి. సైలెన్సర్ మునిగే నీళ్లలోంచి వెళ్లకపోవడమే మంచిది.



● సైలెన్సర్‌ను తుడిచేద్దాం..

వర్షాలకు త్వరగా దెబ్బతినే విడిభాగం సైలెన్సర్. నికెల్ కోటింగ్‌తో ఉండే సైలెన్సర్‌కు మట్టి, బురద అంటినప్పుడు శుభ్రం చేయకుంటే ఆ కోటింగ్ దెబ్బతింటుంది. సైలెన్సర్‌కు అంటిన బురదను ఎప్పటికప్పుడు తుడిచివేయాలి. లేకపోతే రంధ్రాలు పడి, గరగర శబ్దం వస్తుంది. ఆ తర్వాత కొత్తది కొనక తప్పదు. కొత్త సైలెన్సర్ ధరలు రూ. 1600 నుంచి రూ.1800 వరకు ఉన్నాయి. 150సీసీలకైతే రూ. రెండు వేలపైనే ఉంది. సైలెన్సర్‌ను ఎప్పటికప్పుడు తుడుచుకోవడం ఉత్తమం.



● మడ్‌గార్డ్, రిమ్ములు

బురదతో దెబ్బ తినే విడిభాగాల్లో రిమ్ములు, మడ్‌గార్డ్‌లు ముఖ్యమైనవి. బురద అంటినప్పుడు ఎక్కువ కాలం వాటర్ సర్వీసింగ్ చేయించకుండా ఉంటే ఫైబర్ మడ్‌గార్డు, నికెల్ కోటింగ్ ఉన్న ఉక్కు రిమ్ములైనా, స్టీల్ రీములైనా దెబ్బతింటాయి. అందువల్ల వర్షంలో తడిసినా, బురద పట్టినా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. లేదా సర్వీసింగ్ చేయించాలి.



● పెట్రోల్ ట్యాంక్ జాగ్రత్త..

పెట్రోల్‌ట్యాంక్‌కు ఎంత పకడ్బందీ మూత ఉన్నా వర్షం జోరందుకుంటే నీరు లోనికిపోతుంది. అది పెట్రోల్‌తోసహా కార్బోరేటర్‌లోకి చేరుతుంది. వెంటనే వాహనం మొరాయిస్తుంది. అంతటితో అగితే ఫర్వాలేదు. కార్బోరేటర్ నుంచి వెళ్లే వాల్వ్ ద్వారా ఇంజిన్‌కు నీరు చేరితే మరమ్మతులు తప్పవు. భారీ వర్షం కురిసినప్పుడు వర్షంలో ఉంచక పోవడమే మంచిది.



● చైన్ ప్యాకెట్ జాగ్రత్త..

- వర్షం కారణంగా వీల్స్ బేరింగ్‌లో నీరు చేరే ప్రమాదం ఉంది. నీళ్లు అరిపోయాక బేరింగ్‌లో అయిల్ పోయడం మంచిది. రోడ్లపై ఏర్పడే గుంతల్లో వాహనాలు వేగంగా వెళితే ఈ బేరింగ్స్‌లోని బాల్స్ దెబ్బతింటాయి.
- చైన్ ప్యాకెట్ కవర్ ఉన్నా లోనికి నీరు చేరే ప్రమాదముంది. దీంతో గడగడ శబ్దం వస్తుంది. వెంటనే గ్రీస్ రాయాలి. అయిల్ పోయాలి. దీన్ని ఉపేక్షిస్తే చైన్ వదులుగా మారి, ఆపై చెడిపోతుంది.
- షాక్‌అబ్జల్ దెబ్బతింటే షాకింగ్, అబ్జార్బింగ్‌లలో ఇబ్బందులు తప్పవు.

● చిన్న చిన్న విడిభాగాల్లో సమస్యలు...

- వర్షంలో బయటకు వెళ్లివచ్చాక ఒక్కసారి శుభ్రంగా తుడవాలి.
- వాహనం టైర్లలో గాలిని తరుచూ చెక్ చేయించుకోవాలి.
- గుంతల్లోంచి జాగ్రత్తగా వెళ్లాలి. లేదంటే పడిపోయే ప్రమాదముంది.
- ఇంజిన్‌లోకి నీరు చేరకుండా చూసుకోవాలి.
- సైలెన్సర్‌పై పడే బురద మరకలను వెంటనే తుడిచేయాలి.
- వర్షం నీరు కారణంగా బ్రేకులు, కిక్‌రాడ్లు, క్లచ్, గేర్లు జామ్ అయ్యే ప్రమాదముంది. సర్వీసింగ్‌కు ఇచ్చి, ఆయిల్, గ్రీస్ వేయించాలి.
- వాహనం బయట పార్క్ చేయాల్సి వస్తే వర్షం నేరుగా ఇంజిన్‌పై పడకుండా, మధ్య స్టాండ్ వేయాలి.

మొక్కల పెంపకం ఎంతో ఇష్టం

తండ్రి పాయక్‌హుస్సేన్‌తో పాటు బంధువుల్లో చాలామంది అటవీశాఖలో పనిచేస్తుండటంతో ఆ శాఖపై ముక్తార్ హుస్సేన్‌కు ఆసక్తి ఏర్పడింది. ఆశవాహ దక్పథంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చంటారాయన. నిరాశకు లోనయితే అథఃపాతాలానికేనని, కృషి పట్టుదలతో సాధించ లేనిది ఏదీ లేదని పేర్కొంటున్నారు. కలాం చెప్పినట్లుగా యువత కలలు కనాలని, వాటిని సాకృతం చేసుకునేందుకు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నించాలని అన్నారు. పెద్దల అడుగుజాడల్లో, వారు చెప్పినట్లుగా ప్రయత్నించి ఉద్యోగం సాధించానని చెప్పారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆయన ఆత్మీయంగా పలుకరించారు. ఆ ముచ్చట మీకోసం ఆయన మాటల్లోనే...

- అశ్వారావు పేట

ఇంటర్వ్యూ Interview

● ఎండీ ముక్తార్ హుస్సేన్, అటవీశాఖ రేంజ్ అధికారి, అశ్వారావుపేట



కుటుంబ నేపథ్యం..

నాన్న పాయక్‌హుస్సేన్, తల్లి హబీమున్నీసా బేగం. మొత్తం ఎనిమిది మంది అన్నదమ్ములు ఉన్నారు. ఒక అక్క. అన్నదమ్ములలో నలుగురు ఉద్యోగులే. నలుగురు వివిద రకాల వ్యాపారాల్లో స్థిరపడ్డారు. అక్క ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. సతీమణి మలేకా. పిల్లలు పారియా, ఫాతీమ్ చదువుకుంటున్నారు. బీకాం చేశా. ఇంటర్ వరకు సత్తుపల్లిలోనే చదివా. డిగ్రీ మాత్రం ఎస్సార్ అండ్ బీజీఎన్నార్‌లో చదివా.

స్వగ్రామం..

మా సొంతూరు బూర్గంపహాడ్. నాన్న పాయక్‌హుస్సేన్ ఉద్యోగ రీత్యా సత్తుపల్లికి తమ చిన్నప్పుడే వచ్చారు. బంధువులు, స్నేహితులు అందరూ సత్తుపల్లి ప్రాంతంలోనే ఉండటంతో సత్తుపల్లిలో పూర్తిగా స్థిరపడ్డా.

ఉద్యోగ నేపథ్యం..

1997లో ఖమ్మం మొబైల్ స్క్వాడ్‌లో అటవీ శాఖలో ఫారెస్టర్‌గా ఉద్యోగంలో చేరా. రుద్రాక్షపల్లి సెక్షన్ అధికారిగా పనిచేశా. భద్రాచలం డివిజన్‌లోని వీఆర్‌పురంలో డీఆర్‌గా పనిచేసి, అచుతాపురం రీసెర్చ్‌సెంటర్‌కు బదిలీపై వచ్చారు. అక్కడే రేంజర్‌గా పదోన్నతి వచ్చింది. పాల్వంచ వైల్డ్‌లైఫ్ రేంజర్‌గా చేశా. అశ్వారావుపేటలో కొత్తగా ఏర్పడిన రేంజ్‌కు రేంజ్ అధికారిగా బదిలీపై వచ్చా.

మొక్కలంటే ఇష్టం

క్రమశిక్షణతో పనిచేసి అందరి మన్నలను పొందటమే లక్ష్యం. మొక్కలను కాపాడటం, పెంచడం అంటే ఎంతో ఇష్టం. అందుకే గిరిజనులు మొక్కలను నరకడం కన్నా.. వాటిని కాపాడటం ద్వారా కూడా ఉపాధిని పొందవచ్చుననే అంశాన్ని గిరిజనుల్లోకి తీసుకెళ్లి అడవులను కాపాడటానికి ప్రయత్నిస్తా.

లక్ష్మీదేవి ఆశీర్వాదం కోసమే వాయినాలు



ఖమ్మం సాంస్కృతికం: శ్రావణమాసంలో మహిళలు లక్ష్మీదేవిని పూజిస్తారు. ఈ మాసంలో వరలక్ష్మీ అమ్మవారి వ్రతం జరుపుకోవడం ఆచారం. శ్రావణమాసంలో అమ్మవారిని పూజిస్తే అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలుగుతాయని మహిళల నమ్మకం. తమ పసుపు,కుంకుమలను చల్లంగా చూసేందుకు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుతారు. అయితే వ్రతం అనంతరం ముత్తయిదువులకు పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, జాకెట్ పీస్, కొందరైతే చీరలను కూడా వాయినాలుగా అందజేస్తారు. వాయినాలు స్వీకరించిన ముత్తైధువులు, మహిళలు వ్రతం చేసుకున్న వారిని అక్షింతలతో ఆశీర్వదిస్తారు. వాయినాలు స్వీకరించిన మహిళల్లో వరలక్ష్మీ అమ్మవారిని మహిళలు చూస్తున్నట్టు భావిస్తారు. అమ్మవారే స్వయంగా దీవించినట్టు మహిళలు భావిస్తారు. ఈ మాసంలో సామూహిక కుంకుమ పూజల అనంతరం కూడా మహిళలు ఈ వాయినాలను ఇచ్చిపుచ్చుకుంటారు. సౌభాగ్యం కోసం వాయినాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది.

ఈ- ఫిల్లింగ్ ఉంటేనే ట్యాక్స్ పరిధిలోకి..



బోనకల్: ఆదాయపు పన్నును శ్లాబులకు అనుగుణంగా తాత్కాలికంగా మదింపు చేసుకుంటే సూమారుగా చెల్లించవలసిన ఆదాయపు పన్ను తెలుస్తుంది. ఈ మొత్తం ప్రతీ నెలలో కొంత చొప్పున ఉద్యోగి ప్రణాళికాబద్ధంగా అసైన్డ్ జీతాల బిల్లులో మినహాయించిన షెడ్యూల్‌ను(టోకెన్ నెం.తేదీ తో సహా)తీసుకొని భద్రపరుచుకోవాలి. ఫిబ్రవరి నెలలో ఆదాయపు పన్ను ఫారం-16 ప్రకారం మదింపు చేసుకోవాలి. షెడ్యూల్‌లో పాన్ తప్పనిసరిగా పొందుపరచాలి. డీడీవో ఫిబ్రవరి మాసం జీతం బిల్లు పొందే సమయంలో ఫారం-16లు సమర్పిస్తే డిడక్ట్ చేసిన ఆదాయపన్ను టాన్ నెంబర్‌తో జమ అవుతుంది. దీనికి సంబందించిన బిన్ నెంబర్లు ఎస్‌టీవో ఆన్‌లైన్‌లో టాన్ నెంబర్ ద్వారా తీసుకోని ఉద్యోగి వారిగా సీఏతో ఈ-ఫిల్లింగ్ ద్వారా టీడీఎస్ వివరాలు ఆన్‌లైన్ చేయించాలి. ఇలా చేయని వారికి ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌వారు ఫైన్ వేసే అవకాశం ఉంది.

అధికారులకు కల్పతరువు .. 'రుణాల అక్రమాల' కేసు

అమాయకరైతులకు రెవెన్యూ, పోలీసు అధికారుల బెదిరింపు

నాపై ఓ రెవెన్యూ అధికారి తప్పుడు ప్రచారం
ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలతో బ్యాంకుల్లో అక్రమంగా రుణాలుపొందిన కేసులో అమాయక రైతులను కొందరు పోలీసు, రెవెన్యూ అధికారులు బెదిరిస్తూ.. మానసిక వేదనకు గురిచేస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆరోపించారు. సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ రుణా కేసులో కొందరు పోలీసు అధికారులు అమాయకరైతులను పిలిపించి బెదిరిస్తూ.. పెద్ద మొత్తంలో ఆర్థికలావాదేవీలకు తెరతీస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఈ కేసులో ఉన్న బ్యాంకు మేనేజర్‌ను కేసునుంచి తప్పించేందుకు రూ.ఏడులక్షలు చేతులుమారినట్లు సమాచారం ఉందన్నారు. కేసులో ప్రధానసూత్రధారులపై పోలీసుచర్యలను తాము వ్యతిరేకించటంలేదని, కానీ, అమాయకరైతులను వేధిస్తే విపక్షపార్టీలను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. రైతులపై పీడీయాక్టు పెడతామని బెదిరిస్తూ.. కొందరుఅధికారులు పెద్దమొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. అధికారులతీరుపై విచారణ జరపాలని సండ్ర డిమాండ్ చేశారు. తెలిసీతెలియక రైతులు కొందరు రుణాలుతీసుకుంటే.. వారిని వేధింపులకు గురి చేయటం సమంజసంకాదన్నారు. బ్యాంకు, రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా అక్రమ పాస్‌పుస్తకాలు ఎలా బయటకు వచ్చాయని.. రుణాలెలా మంజూరయ్యాయని ప్రశ్నించారు. రైతులకు రుణపరిమితి పెంచకపోవటంతోనే ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఎకరాకు రూ.50వేల వరకూ రుణపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు.

సీబీసీఐడీ విచారణ కోరలేదు..

'రుణాల అక్రమ' కేసులో తాను సీబీసీఐడీ విచారణ కోరినట్లు ఒక రెవెన్యూ అధికారి, అధికార పార్టీ నాయకులతో కలిసి తప్పడు ప్రచారంచేస్తున్నారని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. తాను సీబీసీఐడీ విచారణ కోరలేదన్నారు. అసలు రుణాల అక్రమ వ్యవహారం ఎలా బయటకొచ్చింది? దీనిపై విచారణకు ఎవరు ఆదేశించారో అందరికీ తెలుసునన్నారు. పెద్దసంఖ్యలో రైతులకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉండటంతో విపక్షపార్టీల నాయకులవైపు వేలెత్తి చూపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వపరంగా జరిగే అక్రమాలను బయటపెట్టాలంటే అనేకం ఉన్నాయని, గంగారం133 సర్వేనంబర్ భూముల సర్వేకు సంబంధించి జరుగుతున్న అక్రమ వసూళ్లు, సింగరేణి నష్టపరిహారంలో జరిగిన అక్రమాలు, ఎస్సీ కార్పొరేషన్‌రుణాలు బినామీ పేర్లతో ఎవరుతీసుకున్నారు? పోలీసు, రెవెన్యూకార్యాలయాల్లో దళారులవసూళ్లు వంటి అనేకాంశాలున్నాయన్నారు. వీటన్నింటిని సమయానుకూలంగా ఆధారాలతో బయటపెడతామని సండ్ర పేర్కొన్నారు. రుణ అక్రమాలకు సంబంధించి రైతుల్లో వ్యతిరేకత వస్తున్న క్రమంలో అధికారులు, అధికారపార్టీ నాయకులతో కలిసి సీబీసీఐడీ అంశాన్ని తెరపైకితెచ్చారని.. ఇలాచేయటంతో అధికార పార్టీ నాయకులు రైతులకు నష్టంచేసిన వారవుతారన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు కూసంపూడి రామారావు, జి.సంజీవరెడ్డి, కాటంనేని వెంకటేశ్వరరావు, కె.మహేష్, చాంద్‌పాషా, డి.రాంబాబు, చక్రవర్తి ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

మినీ లోకం



'ఓపెన్' టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం : డీఈవో

ఖమ్మం ఎడ్యుకేషన్: ఓపెన్‌స్కూల్ పది, ఇంటర్ అడ్మిషన్లను ఈ నెల 17నుంచి ప్రారంభిస్తున్నట్టు డీఈవో విజయలక్ష్మీబాయి అన్నారు. అడ్మిషన్లు పొందేవారు సంబంధిత పాఠశాలలు, కళాశాలల్లోని కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. సెప్టెంబరు నాలుగోతేదీవరకు అడ్మిషన్లు పొందవచ్చన్నారు. 21వరకు అపరాధ రుసుంతో అడ్మిషన్లు పొందవచ్చన్నారు. పదోతరగతిలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, పీహెచ్‌సీ, మాజీ సైనికులు, అన్నివర్గాల మహిళాఅభ్యర్థులు రూ.700, ఓసీ అభ్యర్థులు రూ.1200 చెల్లించాలన్నారు. ఇంటర్‌కు రూ.1000లు అన్నివర్గాలవారు చెల్లించాలని, ఓసీ అభ్యర్థులు రూ.1300లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎస్సెస్సీకి అపరాధ రుసుం అన్నివర్గాల వారు రూ.800లు ఓసీ అభ్యర్థులు రూ.1200, ఇంటర్‌కు అపరాధరుసుంతో అన్నివర్గాల వారు రూ.1200, ఓసీ అభ్యర్థులు రూ.1500లు చెల్లించాలని డీఈవో పేర్కొన్నారు.

'శ్రీరక్ష'లో అరుదైన కిడ్నీ శస్త్రచికిత్స



సుమలతను పరీక్షిస్తున్న డా.రాఘవేంద్ర

ఖమ్మం టౌన్: ఖమ్మంనగరంలోని శ్రీరక్ష ఆసుపత్రిలో శుక్రవారం అరుదైన కిడ్నీ శస్త్రచికిత్స చేశారు. ఆరోగ్యశ్రీద్వారా ఉచితంగా నిర్వహించారు. వరంగల్‌జిల్లా చింతగూడెంలోని సుమలత(35) తరచూ కడుపునొప్పితో బాధపడుతుండేది. శ్రీరక్షఆసుపత్రికిరాగా పరీక్షలు నిర్వహించగా.. కుడిపక్కన కిడ్నీలో కణితి పెరిగిందని తేలింది. యూరాలజిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర సుమలతకు శస్త్రచికిత్స నిర్వహించి కణితిని తొలగించారు. గతంలో కణితివస్తే కిడ్నీని తొలగించాల్సి వచ్చేది. దీంతో శస్త్రచికిత్సచేయించుకున్న వారు ఒక్క కిడ్నీతోనే జీవించాల్సివచ్చేది. శుక్రవారం 'శ్రీరక్ష'లో నిర్వహించిన శస్త్రచికిత్స లో డాక్టర్ రాఘవేంద్ర కణితిని మాత్రమే తొలగించి అరుదైన శస్త్రచికిత్సచేశారు. ఖమ్మంలో తొలిసారిగా అరుదైన శస్త్రచికిత్సను నిర్వహించిన డాక్టర్‌రాఘవేంద్ర, మిగతా వైద్యులను శ్రీరక్ష ఆసుపత్రి అధినేత డాక్టర్ జి.వెంకటేశ్వర్లు అభినందించారు. శస్త్రచికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేశారని ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ డి.దివాకర్ తెలిపారు.

'ఎంఆర్' టీకాలను పిల్లలకు తప్పక వేయించాలి

జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ కొండల్‌రావు



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కొండల్‌రావు

ఖమ్మం టౌన్: జిల్లాలో తొమ్మిదినెలల నుంచి 15ఏళ్ల వయస్సున్న పిల్లలందరికీ మీజిల్స్ రుబెలా (ఎంఆర్) టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.కొండల్‌రావు పేర్కొన్నారు. ఈ నెల17న మీజిల్స్‌రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా డీఎంహెచ్‌వో శుక్రవారం తనచాంబర్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. మీజిల్స్ రుబెల్లా టీకాకు సంబంధించిన పోస్టర్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ బి.మాలతితో కలిసి విడుదలచేశారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో మీజిల్స్ (తట్టు) రాకుండా టీకావేసేవారని, ఇప్పుడు మీజిల్స్ రుబెల్లా రాకుండా ఒకేటీకాను రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ టీకాను జిల్లా వ్యాప్తంగా 9నెలలనుంచి 15ఏళ్లవయస్సున్న వారందరికీ వేసేలా ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,54,621 పిల్లలు ఉన్నట్టు గుర్తించామన్నారు. వారందరికీ ఈ నెల17నుంచి వచ్చేనెల 25వరకు టీకాలువేసే కార్యక్రమం చేపడతామని డీఎంహెచ్‌వో డాక్టర్ కొండలరావు పేర్కొన్నారు. టీకాలు వేసేందుకు 450మంది ప్రత్యేక నిపుణులను ఏర్పాటుచేశామన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మీజిల్స్ రుబెల్లా టీకా వేస్తారన్నారు.

మీజిల్స్, రుబెల్లా ప్రమాదకరమైనవి..

మీజిల్స్, రుబెల్లా వ్యాధులు ప్రమాదకరమైనవని డీఎంహెచ్‌వో డా.కొండల్‌రావు పేర్కొన్నారు. మీజిల్స్‌వ్యాధితో శరీరంపై ఎర్రని దద్దుర్లు రావడం, తీవ్రమైన జ్వరం, కళ్లు ఎర్రబడటంతోపాటు దగ్గు, జలుబు ఉంటుందన్నారు. మీజిల్స్‌తో చిన్నారు లకు న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపువంటి వ్యాధులు వస్తాయన్నారు. ఇది అంటువ్యాధి అన్నారు. గర్భిణులకు రుబెల్లాసోకితే పుట్టబోయే బిడ్డకు కంటిలోపాలు, వినికిడిలోపం, మెదడు, గుండె సంబంధితలోపాలు కలుగుతాయన్నారు.

● కొన్ని ప్రత్యేకసందర్భాల్లో గర్భస్రావం కావడం, మృతశిశువు జన్మించడం జరుగుతుందన్నారు. అందుకే మీజిల్స్ రుబెల్లా వ్యాధులు సోకకుండా 'ఎంఆర్' టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని డీఎంహెచ్‌వో సూచించారు. గతంలో మీజిల్స్ టీకా వేయించినా, ఇప్పుడు మీజిల్స్ రుబెల్లా టీకా వేయించవచ్చని డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు పేర్కొన్నారు.

'బహిరంగ విసర్జన రహిత నగరం'గా .. కార్పొరేషన్

మేయర్ డాక్టర్ జి.పాపాలాల్

ఖమ్మం కార్పొరేషన్: ఖమ్మం నగరపాలక సంస్థను బహిరంగ విసర్జనరహిత నగరంగా(ఓడీఎఫ్) నగరమేయర్ జి.పాపాలాల్ ప్రకటించారు. మేయర్ తనఛాంబర్‌లో సిటీశానిటేషన్‌ఫోర్స్ సభ్యులతో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కార్పొరేషన్‌ను బహిరంగ విసర్జనరహిత నగరంగా ప్రకటిస్తూ.. చేసిన తీర్మానాన్నిఆమోదించారు. మేయర్ డా. పాపాలాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే నగరంలో నిర్దేశించిన మేరకు మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. పారిశుధ్య నిర్వహణకోసం అదనంగా ఆధునాతన డంపర్ బిన్‌లు, ఆటోట్రాలీలు, రిక్షాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. రూ.43లక్షల వ్యయంతో స్వీపింగ్‌మిషన్‌ను కొనుగోలు చేశామని మేయర్ పేర్కొన్నారు. కార్పొరేషన్‌లో మరుగుదొడ్లు లేని 4543 ఇళ్లకు 'స్వచ్ఛభారత్, స్వచ్ఛతెలంగాణ' కార్యక్రమాల ద్వారా 4339 మరుగుదొడ్లు నిర్మించినట్టు మేయర్ వివరించారు. మిగిలిన 204 ఇళ్లల్లో మరుగుదొడ్లకు బిల్లులు జనరేట్‌కావాల్సిన వారున్నారన్నారు. ప్రజల వినియోగం కోసం 11కమ్యూనిటీ టాయ్‌లెట్లలో రెండుపూర్తయి నిర్మాణంలో తొమ్మిది ఉన్నాయని, 22 పెట్రోల్‌బంకుల్లో మరుగుదొడ్లను ప్రజా మరుగుదొడ్లుగా ప్రకటించామన్నారు. ఆరు పబ్లిక్ టాయ్‌లెట్లు, 10మాడ్యులర్ షీ టాయ్‌లెట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఓడీఎఫ్‌ద్వారా కార్పొరేషన్ రాష్ట్రస్థాయిలోనే పరిశుభ్రమైన నగరంగా ప్రథమ స్థానంలో నిలుస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు, చాంబర్ ఆఫ్ కామర్స్, విద్యాశాఖ, టౌన్‌లెవల్ ఫెడరేషన్ సభ్యులు, పారిశుధ్య, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు శంకుస్థాపన

తల్లాడ: తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణానికి శుక్రవారం తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి శంకుస్థాపన చేశారు. నారాయణపురం దళిత కాలనీలో మహంకాళి మహాలక్ష్మి ఇంటి వద్ద నుంచి తడికమళ్ల నరసింహారావు ఇంటి వరకు రూ.5లక్షలు అంచనా వ్యయంతో సీసీరోడ్డు మంజూరైంది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు మూకర ప్రసాద్, సర్పంచి కోటా అరుణ, టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు రెడ్డం వీరమోహన్‌రెడ్డి, సరికొండ వీరంరాజు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుతూ

భారీ జాతీయ పతాకంతో ప్రదర్శన

తల్లాడ: స్వాతంత్ర్య స్ఫూర్తిని వెలుగెత్తి చాటుతూ తల్లాడలో 350 అడుగుల పొడవైన జాతీయ పతాకంతో భారీ ప్రదర్శన నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు జాతీయ పతాకాన్ని చేబూని నిర్వహించిన ప్రదర్శన చూసిన వారిలో సైతం జాతీయ భావాన్ని పెంపొందించింది. క్విట్ ఇండియా ఉద్యమం జరిగి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా, 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నాహకంగా దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్, ఐడియా సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోటగిరి సీతమ్మ మెమోరియల్ కళాశాల, బాలభారతి విద్యాలయానికి చెందిన వందలాది మంది విద్యార్థులతో తల్లాడలో శుక్రవారం భారీ ప్రదర్శన జరిగింది. బాలభారతి విద్యాలయం వద్ద ప్రదర్శనను జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి డీవైఎస్వో ఎం.పరంధామరెడ్డి, తల్లాడ ఎంపీపీ సరికొండ లక్ష్మీపద్మావతి, తల్లాడ ఎస్సై మేడ ప్రసాద్ ప్రారంభించారు. బాలభారతి విద్యాలయంలోనే జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డీవైఎస్వో పరంధామరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని భావిభారత పౌరుల్లో నింపాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో తల్లాడ ఉప సర్పంచి వేమిశెట్టి వెంకటేశ్వరరరావు, ఎస్ఎస్వై నిర్వాహకులు దారా విష్ణుమోహన్‌రావు, కేఎస్ఎమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు, దాసరి వీరభద్రరదావు యూత్ క్లబ్, ఐడియా సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గిదేవర అజయ్‌కుమార్, ధరావత్ కృష్ణ, గాదె కృష్ణారావు, కార్యవర్గ సభ్యులు మేడి రామారావు, దాసరి శ్రీనివాసరావు, మూలగొండ్ల నాగేశ్వరరావు, పూల నరసింహారావు, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పతాక ప్రదర్శనను ప్రారంభిస్తున్న డీవైఎస్వో, ఎంపీపీ, ఎస్సై

‘రజకులకు బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలివ్వాలి’

తల్లాడ: రజకులకు బ్యాంకుతో సంబంధం లేకుండా రుణాలు నేరుగా అందజేయాలని రజక సేవాసంఘం జిల్లా అద్యక్షుడు పాగర్తి సుధాకర్ కోరారు. శుక్రవారం తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో మండల కమిటీ అద్యక్షుడు తాళ్లూరి దర్గయ్య అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రజకులు సంక్షేమంకోసం బడ్జెట్‌లో రూ.250కోట్లు కేటాయంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో రజకుల అభివృద్ధి కోసం ఇచ్చే రుణాలను బ్యాంకుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, 50 సంవత్సరాలు దాటిన రజకులకు ఆసరా పింఛన్ ఇవ్వాలని, రజకులకు ఉన్న ఈనాం భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సాంబ, కల్పన, సీత, కృష్ణ కుమారి, పుల్లారావు, నరేష్, భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధారం యూపీఎస్‌లో ఉట్టికొట్టే వేడుక

సత్తుపల్లి రూరల్: కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం సత్తుపల్లి మండలం సిద్ధారం యూపిఎస్ పాఠశాలలో ఉట్టి కొట్టే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ఉత్సహంగా ఉట్టి కొట్టె కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్ఎం మధుసూదనరాజు మాట్లాడుతూ విద్యార్థులకు సంప్రదాయాలను తెలిపేందుకే అన్ని మతాల పండుగలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈకార్యాక్రమం లో ఎస్ఎంసీ ఛైర్మన్ అశోక్, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, మాలతి, మురళీకృష్ణ, నాగాచారి, మస్తాన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న విద్యార్థులు

బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించాలి

పెనుబల్లి: పెనుబల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలను అక్టోబర్ రెండు నాటికి సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించాలని పెనుబల్లి ఎంపీడీవో ఆర్వీ సుబ్రమణ్యం అన్నారు. ఆయన శుక్రవారం పెనుబల్లి ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచిలు, గ్రామపంచాయతీ సిబ్బందికి మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. స్వచ్ఛత వారోత్సవాల సందర్భంగా మండలంలోని ప్రతి గ్రామానికీ మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి లేని ఇంటికి నిధులు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంలో సర్పంచులు, కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎ.నాగేశ్వరరావు, కార్యదర్శులు ఆర్.నీరజ, రామ్‌ప్రసాద్, సర్పంచిలు రాంబాబు, బుల్లెమ్మ, కృష్ణవేణి, హైమావతి, బాలరాజు, రాజిని రాంబాబు పాల్గొన్నారు.

లంకపల్లిలో ప్రదర్శన

స్వచ్ఛ వారోత్సవాల సందర్భంగా మండలపరిధిలోని లంకపల్లి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో ఆర్వీ సుబ్రమణ్యం, సర్పంచి కొత్తపల్లి మారేశ్వరి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. మండల బృదంతో పాటు గ్రామస్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం సర్పంచి కొత్తపల్లి మారేశ్వరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధికారులు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాన్ని బృందాలుగా ఏర్పడి వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మందపాటి హేమలత, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి, ఈవోఆర్డీ నాగేశ్వరరావు, ఎంఈవో కె.ప్రభుదాస్, టీఆర్ఎస్ నాయకులు మందపాటి వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సరస్వతీ ఆలయంలో సామూహిక లక్ష కుంకుమార్చనలు



సరస్వతీ ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న భక్తులు

సత్తుపల్లి రూరల్: శ్రావణమాసం సందర్భంగా సత్తుపల్లి పట్టణశివార్లలోని శ్రీలలితా, శ్రీగాయత్రీ సహిత శ్రీజ్ఞాన సరస్వతీ దేవి ఆలయంలో శుక్రవారం భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం నుంచే ప్రత్యేక పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. లలితసహస్ర నామముతో సామూహిక లక్షకుంకుమార్చన, మహామంత్రపుష్పం, గణపతిపూజ, హోమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయానికి పట్టణంతో పాటు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసింది.

రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

● బైపాస్‌రోడ్లు నిర్మించాలి ● నకిలీ పాస్‌పుస్తకాల కేసును సీబీసీఐడీకి అప్పగించాలి ● కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి మానవతారాయ్

సత్తుపల్లి రూరల్: జాతీయ రహదారి నిర్మాణం పేరుతో నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం సత్తుపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి సూర్యాపేట నుంచి అశ్వారావుపేట వరకూ జరుగు రోడ్డు నిర్మాణంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ పట్టణాల ఉనికి కొల్పోయే ప్రమాదం ఉందన్నారు. జాతీయ రహదారిని పట్టణాల మధ్యలోంచి కాకుండా బైపాస్‌రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో చాలా మంది భవనాలు, షాపులు కొల్పోయి రోడ్డున పడతారన్నారు. రోడ్డు విస్తరణలో భూములను కోల్పోయిన వారికి ప్రభుత్వ రేటు ప్రకారం కాకుండా, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

కేసును సీబిసీఐడీకి అప్పగించాలి

నకిలీ పాస్‌పుస్తకాలతో వివిధ బ్యాంకుల్లో రుణాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఈ కేసును సీబిసీఐడీకి అప్పగించి విచారణ జరిపించాలన్నారు. నకిలీ పాస్‌పుస్తకాల కుంభకోణంలో బ్యాంకు అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన ప్రతిఒక్కరినీ కఠినంగా శిక్షించాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి సుబ్బారావు, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, గంగిశెట్టి ప్రసాద్, గాదె చెన్నకేశవరావు, గాయం రాంబాబు, ఇ.కృష్ణ, వరపర్ల అనిల్, దామాల సురేష్, దయ్యాల అనిల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మానవతారాయ్

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	జయ జానకీ నాయక
● శ్రీబాలాజీ	ఫిదా
● సాయి బాలాజీ	లై
శ్రీకృష్ణ	గ్రీన్‌కార్డ్

మీ సేవలో ‘ఆంధ్రజ్యోతి’

పాఠకులకు ‘ఆంధ్రజ్యోతి’ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం: ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు: కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ పనిచేస్తోందని సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలో టీడీపీ తరపున శుక్రవారం ప్రమాదంలో మృతిచెందిన దిరిశాల నాగరత్నం కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును ఆయన అందచేశారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర ప్రసంగిస్తూ టీడీపీలో చురుకైన పాత్ర పోషించిన కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. పార్టీలో సభ్యత్వం కలిగి ప్రమాదంలో మృతి చెందిన కార్యకర్తలను జీవిత బీమా ద్వారా ఆదుకొనేందుకు ప్రత్యేక సంక్షేమ నిధిని నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందిచే క్రమంలో నారాయణ విద్యాసంస్థలు ఫీజు రాయితీ కల్పిస్తున్నాయన్నారు. నిరుపేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వ పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు డబుల్ బెడ్‌రూం పథకానికి యూనిట్ ప్యాకేజీ రూ.9లక్షలు కేటాయిస్తేనే పథకం లక్ష్యం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకలు గొర్రెపాటి రాధయ్య, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కాటమనేని వెంకటేశ్వరరావు, పట్టణ కమిటీ అద్యక్షుడు బోబోలు లక్ష్మణావు, మాదాల గోపాలరావు, బొక్కా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బాణోతు బాలు, నరసింహారావు, డి.శేషగిరి, సీహెచ్ కిరణ్ పాల్గొన్నారు.

అనుమోలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర

పెనుబల్లి: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం మండల పరిధిలోని గంగదేవిపాడు గ్రామ పరిధిలో అనుమోలు లలిత కుమారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని



బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

గంగదేవిపాడు గ్రామానికి చెందిన అనుమోలు లలితకుమారి ఇటీవల మృతి చెందింది. ఈసందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య మృతి చెందిన లలితకుమారి భర్త రమేష్‌ను ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మోరంపూడి బాబూరావు, గువ్వల వెంకటరెడ్డి, అనుమోలు సాంబశివరావు, రాంబాబు ఉన్నారు.

అసమర్థపాలన సాగిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం

16న నిరుద్యోగ సదస్సుకు హాజరుకానున్న ప్రొఫెసర్ కోదండరాం: ఏఐవైఎఫ్

కొణిజర్ల: సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి, మూడేళ్ల పాలన పూర్తి అయినా 20వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని ఐఏవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కొణిజర్ల దొండపాటి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామంటూ ప్రకటనలు మాత్రమేచేస్తే సహించమని హెచ్చరించారు. ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో పేరు నమోదు చేసుకున్న ప్రతి నిరుద్యోగికీ రూ.ఐదువేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న భక్తరామదాసు కళాక్షేత్రంలో నిరుద్యోగ సదస్సును నిర్వహిస్తున్నామని, ఆసదస్సుకు టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారని, యువత, నిరుద్యోగులందరు సదస్సుకు హజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు అబ్బూరి మహేష్, జిల్లా నాయకులు నాగబాల రామకృష్ణ, సతీష్‌రెడ్డి, సోముల సైదాబాబు, గొడ్డుగర్ల గిరి, బండారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి మండలాధ్యక్షుడుగా బాబు

బోనకల్: తెలంగాణ జాగృతి మండలాధ్యక్షుడిగా గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన కంచెర్ల బాబు నియమితులయ్యారు. స్థానిక టీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి నియమాక పత్రాన్ని అందజేశారు. జాగృతి ద్వారా పలు కార్యక్రమాలను చేయాలని సూచించారు. .ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్‌రాజ్ బందం శ్రీను, కొమ్మినేని సత్యనారాయణ, ప్రదీప్, డేవిడ్, నర్సింహారావు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

తల్లాడ: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నిరాజకీయ పార్టీలు కలిసి జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి వత్తిడి తేవాలని బీసీ సంక్షేమసంఘం మండల కమిటీ అధ్యక్షుడు మల్లెల వెంకటాచారి కోరారు. శుక్రవారం తల్లాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో బీసీల ప్రాతినిధ్యం 14శాతానికిలోపు ఉందని, జనాభాలో 56శాతం ఉన్న బీసీలకు చట్టసభల్లో కనీస ప్రాతినిధ్యం లేకపోవడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో వెంకటాచారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణ, మహేష్, రాకేష్ పాల్గొన్నారు.

బోనకల్‌లో స్వచ్ఛభారత్ ర్యాలీ

బోనకల్: బోనకల్‌లో శుక్రవారం స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ చిట్టుమోదు నాగేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎం.విద్యాలత, జడ్పీటీసీ బాణోతు కొండ, ఈవోఆర్డీ గీతాశ్రీ, ఏపీవో అప్పారావు పాల్గొన్నారు.

శ్రీకవితలో ఐ.ఓ.టిపై వర్క్‌షాపు

కారేపల్లి: మండల పరిధిలోని శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఐ.ఓ.టి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) అనే కార్యక్రమంపై రెండు రోజులు పాటు జరగనున్న వర్క్‌షాపును ప్రిన్సిపాల్ కె.ప్రకాశం ప్రారంభించారు. ఈసీఈ, సీఎస్ఈ చదువుతున్న చివరిసంవత్సరం విద్యార్థులకు నెట్ ఆధారంగా పనిచేసే వస్తువుల నైపుణ్యత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ జాన్‌బాబు, డైరక్టర్ ఎన్ రామారావు, ఏవో జాలాధిభద్రయ్య, ప్లేస్ మెంట్ ఆఫీసర్ వీరభద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.

మడుపల్లి హైస్కూల్లో మినరల్ వాటర్‌ప్లాంట్ ప్రారంభం

మధిర రూరల్: మధిర మండలం మడుపల్లి ప్రభుత్వ జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో శుక్రవారం మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి కృషితో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేశారు. ఈప్లాంట్‌ను మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జవ్వాజి ఆనందరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలకు మినరల్ వాటర్‌ప్లాంట్‌ను మంజూరుచేయించిన రేణుకాచౌదరికి, ఐఏసీటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. 200 లీటర్ల కెపాసిటీతో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ సర్పంచ్ శీలం వెంకటరెడ్డి, నాయకులు కర్లపూడి అప్పారావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అయిలూరి ఉమామహేశ్వరరెడ్డి, మాదల వీరయ్య, కొఠారి రాఘవ పాల్గొన్నారు.

విద్యార్థుల పురోభివృద్ధికి గురుకుల సంస్థ చేయూత

కల్లూరు: సమాజంలో అట్టగుడున ఉన్న బడుగు, బలహీనవర్గాలకు చెందిన పేద విద్యార్థుల పురోభివృద్ధికి గురుకుల విద్యాలయ సంస్థ చేయూతనిస్తోందని రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాముల లక్ష్మణ్, కల్లూరు డివిజన్ అధ్యక్షుడు దశరథ నాయక్ అన్నారు. కల్లూరులో శుక్రవారం ఏర్పాటైన తెలంగాణ గురుకుల సంస్థ పేరెంట్స్ సమావేశంలో వారు ప్రసంగించారు. రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ కుమార్ మార్గదర్శకత్వంలో గురుకులంలో కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. కల్లూరులోని గురుకుల బాలికల విద్యాలయంలో టీజీపీఏ ఆధ్వర్యంలో శనివారం తల్లిదండ్రుల అవగాహన సదస్సు, శ్రమదానం, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ అసోసిషేయన్ నాయకులు బొక్కా వెంకటేశ్వరరావు, టీపీటిఎఫ్ అధ్యక్షుడు కొరకొప్పు రామారావు, తడికమళ్ల సురేష్, కొరకొప్పు ప్రసాద్, గద్దల కృష్ణ, మాడుకుల కృష్ణ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

కల్లూరులో సీసీ రహదారికి శంకుస్థాపన

కల్లూరు: కల్లూరుల పంచాయితీ శివారు కాలనీ రామానగర్‌లో రూ.7 లక్షలు అంచనాతో నిర్మించనున్న సీసీరహదారి నిర్మాణానికి స్థానిక సర్పంచి భరోతు సుజాత భూమి పూజ చేసి శుక్రవారం నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎంపీ నిధులునుంచి రూ.5 లక్షలు, గ్రామపంచాయితీ నిధుల నుంచి రూ.2 లక్షలు కలిపి సీసీ రహధారి నిర్మాణాన్ని చేపట్టుననట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బొలగాని తిరుపతి రావు, టీఆర్ఎస్ నాయకులు కీసర వెంకటేశ్వరరెడ్డి, భరోతు రాము, పంచాయితీ వార్డు సభ్యులు మీరాబి, ఉబ్బన వెంకటమ్మ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక

సత్తుపల్లి రూరల్: వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్, ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సత్తుపల్లిలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవ నూతన కమిటిని శుక్రవారం ఎన్నుకున్నారు. సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఉత్సవ కమిటి ఛైర్మన్‌గా గుండు ఉమామహేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడుగా వందనపు సత్యనారాయణ, గుడిమెట్ల గాంధీ, ఫండ్ రైజింగ్ ఛైర్మన్‌గా కొత్తూరు కోటేశ్వరరావులను ఎన్నుకున్నారు. అనంతరం కమిటి భాద్యులు మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన పట్టణంలోని కొదండ రామాలయ ఆవరణలో గణపతి నవరాత్రి ఉత్సవాలకు భూమి పూజా కార్యాక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం బాధ్యులు కొత్తూరు రాజేశ్వరరావు, వనమా వాసు, రతికంటి సత్యబాబు, పొలిశెట్టి శివకుమార్, గుడిమెట్ల పద్మనాభం, శ్రీనివాసరావు, సత్యనారాయణ, గిరి గోవర్దన్, సతీష్, కిషోర్, వినయ్, ఆదినారాయణ, కొత్తూరు ఉమామహేశ్వరరావు, గంగిశెట్టి జగదీష్ పాల్గొన్నారు.

వరిలో కాలిబాటలపై రైతులకు అవగాహన

వైరా: వైరా మండలం దాచాపురం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శిక్షణ విద్యార్థినులు శుక్రవారం వరిలో కాలిబాటలు తీయటం గురించి రైతులకు అవగాహన కల్పించారు. వీటిని నాటిన తర్వాత ప్రతిరెండుమీటర్లకు 20సెంటీమీటర్లు కాలిబాటలను తీసుకోవాలని ఇలా తీయటం వలన పైరుకు గాలి, వెలుతురు అందడంతోపాటు చీడపురుగుల ఉధృతిని కొంతవరకు అదుపుచేసుకోవచ్చునని తెలిపారు. ఈకాలిబాటలను తూర్పు-పడమర దిశలో తీసుకోవాలని, ఈదిశలో తీయటం వలన రోజంతా మొక్కలకు సూర్యరశ్మి సమృద్ధిగా అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో రైతులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, కళాశాల శిక్షణ విద్యార్థినులు అనూష, ఇస్రా, జ్యోత్స్న, మౌనిక, నివేదిత, ప్రణయ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను పరామర్శించిన పెనుబల్లి నాయకులు

పెనుబల్లి: ఇటీవల అనారోగ్యానికి గురైన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును పరామర్శించేందుకు పెనుబల్లి మండల టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లారు. అనంతరం ఆయన్ను పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి వాకబు చేశారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి, పెనుబల్లి టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెక్కిలాల లక్ష్మణ్‌రావు, కారాయిగూడెం సొసైటీ అధ్యక్షుడు చింతనిప్పు శ్రీనివాసరావు, గోదారాములు, కనగాల వెంకటరావు, కోమటి ప్రసాద్, ఎడ్ల సుబ్బారావు, నాగదాసు, చలపతిరావు, చీకటి రామారావు ఉన్నారు.

మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన

పెనుబల్లి: మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వేయుంచాలని లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శాంతారాణి అన్నారు. శుక్రవారం ఆమె మండల పరిధిలోని కందిమళ్ల వారి బంజర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లంకాసాగర్ పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

పెనుబల్లి: పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను శుక్రవారం విద్యార్థులు కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళలు, ఆటలు పట్ల కూడా ఆసక్తిని అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేఎం బంజర్‌లో కేన్సర్ వ్యాధిపై క్యాంపు ఏర్పాటు

పెనుబల్లి: కేన్సర్ వ్యాధి నిర్ధారణకు పెనుబల్లి మండలపరిధిలోని కందిమళ్లవారి బంజర్ గ్రామంలో శుక్రవారం ఖమ్మం నగరానికి చెందిన ఆర్ఎన్‌టీసీ బృదం ప్రత్యేక క్యాంపును నిర్వహించారు. లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్య బృదం ఆధ్వర్యంలో ఈ క్యాంపును నిర్వహించారు. ఈక్యాంపులో అనుమానిత వ్యాధిగ్రస్తులు 40 మంది నుంచి కళ్లె స్వీకరించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్థులకు టీబీ మందులు మానేయవద్దని, అలా చేయడంవల్ల వ్యాధి ముదిరి కేన్సర్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. ఈ క్యాంపులో లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

డాక్టర్ శాంతారాణి, ఖమ్మం బృందం సభ్యులు ఎస్‌పీఎస్ సురేష్, విజయకుమారి, శ్రీలత, దినేష్, రామకృష్ణ, ల్యాబ్ టెక్నీషియన్లు మజీద్, సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రాణం..తృణప్రాయం

ప్రాణంపై తీపిలేదు. మరణాన్ని మాత్ర వేసుకున్నంత తేలిగ్గా తీసుకుంటున్నారు. బతుకు భారంగా భావించి క్షణికావేశంలో చావేశరణ్యంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఫలితంగా వారి వెనుకున్న కుటుంబాలు వేదన చెందుతున్నాయి. కారణం ఏదైనా మరణం సరికాదని తెలిసినా బలవన్మరణాలు ఆగటంలేదు.. శుక్రవారం వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఇందులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్ మండలాలకు చెందిన ఒక్కొక్కరూ ఉన్నారు.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముగ్గురి బలవన్మరణం
- అత్త మందలింటంతో ఒకరు, కడుపునొప్పితో ఓ యువతి
- మద్యానికి బానిసై మరో వ్యక్తి..




కస్తూరి, రమ్య మృతదేహాలు

టేకులపల్లి: ఉరివేసుకొని ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. టేకులపల్లి మండల పరిధిలోని బిల్లుడుతండాకు చెందిన దారావతు రాంజీ భార్య రమ్య(24) అత్త లక్ష్మీ తరుచూ ఘర్షణ పడుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆమెను అత్త లక్ష్మీ మందలించింది. ఈక్రమంలో ఇంట్లో ఇవ్వరులేని సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఇరుగుపొరుగు వారు ఇది గమనించి ఆమెను కిందికి దించారు. అప్పటికే ఆమె మృతిచెందింది. మృతురాలికి భర్త రాంజీ, మూడేళ్ల కుమార్తె, ఆరు నెలల కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి ఎస్‌ఐ ఒ.మురళి తెలిపారు.

కడుపునొప్పి తాళలేక..

జూలూరుపాడు: కడుపు నొప్పి భరించలేక ఓయువతి ఆత్మహత్య చేసుకుంది. జూలూరుపాడు పంచాయతీ పరిధిలోని న్యూకాలనికి చెందిన కల్లోజి కస్తూరి (18) ఈ ఘటనకు పాల్పడింది. కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడు తుండగా, కుటుంబసభ్యులు చికిత్స వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఎంతకూ తగ్గకపోపోవటంతో కస్తూరి మనస్థాపానికి గురై ఇంట్లో తల్లిదండ్రులు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. యువతి తండ్రి రాజు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదు చేశారు.

మద్యానికి బానిసై..

కొత్తగూడెంక్రైం: సుజాతనగర్ మండల పరిధిలోని చిట్టి రామవరానికి చెందిన యువకుడు గుగులోత్‌రవి (35) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా ఆయన మద్యానికి బానిసై తరుచూ కుటుంబసభ్యులతో గొడవకు దిగుతున్నాడు. ఇటీవల ఈ గొడవలు ఎక్కువయ్యాయి. గురువారం రాత్రి మనస్థా పానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ దుర్మరణం



సంఘటన ప్రదేశంలో కోటేశ్వరరావు మృతదేహం

తల్లాడ: ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ లైన్‌కు కనెక్షన్ ఇస్తూ ఎలక్ట్రీషియన్ దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శుక్రవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లక్ష్మీనగర్ సమీపంలో శుక్రవారం జరిగింది. మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన గుత్తా కోటేశ్వరరావు(50) ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మీనగర్ సమీపంలోని దగ్గుల వెంకటరెడ్డికి చెందిన పొలంవద్దనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కోటేశ్వరరావు కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్‌లైన్‌కు కనెక్షన్ ఇస్తున్నాడు. ఈ ప్రయత్నంలో విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారిద్దరికి వివాహాలు అయ్యాయి.

వాగుదాటుతూ రైతు మృతి

తల్లాడ: పశువులు మేస్తుండగా మళ్లించే క్రమంలో వాగుదాటుతున్న రైతు మృతి చెందాడు. ఈ దుర్ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలో జరిగింది. గొల్లగూడేనికి చెందిన కాపా సత్యనారాయణ(60) పశువులను మేత కోసం పొలానికి తోలుకెళ్లాడు. మేతకు వెళ్లిన పశువులు పైరులో మేస్తుండగా వాటిని మళ్లించే ప్రయత్నం చేశాడు. గంగదేవిపాడువాగు దాటే ప్రయత్నంలో నీటమునిగి మృతిచెందాడు. సత్యనారాయణకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఈజీఎస్ జేఈ ఆత్మహత్యాయత్నం

చింతకాని: చింతకాని మండలం ఉపాధిహామీ పథకంలో జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తన్నీరు అరుంధతి శుక్రవారం అధిక మోతాదులో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే కుటుంబ సభ్యులు ఖమ్మం తరలించారు. ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు సాంకేతిక సహాయకులు అరుంధతికి తెలియకుండా చెక్కు మెజర్ పాస్ చేయడం, ఎంబీ పుస్తకం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతుండటంతో మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి యత్నించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

చిన్నారికి మోతాదు మించి మందు

- సకాలంలో వైద్యంతో తప్పిన ప్రాణాపాయం

దుమ్ముగూడెం: వైద్యానికి వచ్చిన ఓ చిన్నారికి ఆర్‌ఎంపీ మోతాదుకు మించి మందుఇవ్వటతో పరిస్థితి విషమంగా మారింది. ప్రభుత్వ వైద్యుడు సకాలంలో స్పందించటంతో ప్రాణాపాయం తప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల సరిహద్దు సోములగూడేనికి చెందిన ఓ మహిళ శుక్రవారం చిననల్లబల్లికి చెందిన గ్రామీణ వైద్యుడి వద్దకు వచ్చింది. రెండు నెలల చిన్నారి విరోచనాలతో బాధపడుతోందని చెప్పింది. ఆయన ఆచిన్నారికి ఐదురకాల యాంటి బయాటిక్స్‌ను ఇంజక్షను, మాత్రల రూపంలో ఇచ్చాడు. పరిస్థితి విషమంగా మారింది. ఈ విషయం తెలిసిన పర్ణశాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి నరేష్ చిన్నారికి అవసరమైన చికిత్స చేశాడు. సమస్యను పరిష్కరించారు.

సత్తుపల్లిలో గంజాయి జాడలు

- గుట్టుగా గుట్కా విక్రయాలు
- పోలీసుల నిరంతర తనిఖీలు
- ఆగని దందా

సత్తుపల్లి : సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో గంజాయి అనవాళ్లు బయటపడుతున్నాయి. రాష్ట్రంలో మత్తు పదార్థాల (డగ్స్)వినియోగానికి సంబంధించి ఒకపక్క ప్రత్యేక (సిట్) బృందం హైదరాబాద్‌లో విచారణ జరుపుతుండటం తెలిసిందే.ఈక్రమంలో మత్తుపదార్థాల వినియోగంపై రాష్ట్రం ప్రభుత్వం సీరియస్‌గా ఉండటంతో పోలీసులు నిఘా పెంచారు. ఇటీవల సత్తుపల్లి పట్టణంలో గంజాయి పొట్లాలు బయట పడిన విషయం విదితమే. తాజాగా పెనుబల్లిలో విక్రయానికి సిద్ధంగా ఉన్న 2.8కిలోల గంజాయిని వీఎంబంజర్ పోలీసులు స్వాధీనం చేసుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.

సత్తుపల్లి కేంద్రంగా

సత్తుపల్లి కేంద్రంగా కొందరు గంజాయి వ్యాపారం కొనసాగిస్తున్నారా అనే ప్రశ్నకు అవుననే సమాధానం వస్తోంది. బెంగళూరు నుంచి గంజాయి తీసుకొచ్చినట్లు తెలియటంతో ఇటీవల పోలీసులు విచారణ నిర్వహించారు. ఏపీలోని విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల నుంచి సత్తుపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు రవాణా జరుగుతోందనే ఆరోపణలున్నాయి. గతంలో ఇలా రవాణా చేస్తున్న సందర్భంగా పెద్ద మొత్తంలో గంజాయిని వీఎం బంజర్ పోలీసులు పట్టుకున్నారు. సత్తుపల్లి పట్టణం, కాకర్లపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని కొందరు ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల సత్తుపల్లి పోలీసులు సాగర్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. తాజాగా శనివారంరాత్రి పెనుబల్లిలో నలుగురి అదుపులోకి తీసుకొని వారినుంచి 2.8కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరిలో కాకర్లపల్లికి చెందిన మహిళ ఒకరు ఉన్నారు.

జోరుగా గుట్కా వ్యాపారం

గంజాయితో పాటు నిషేధిత గుట్కా వ్యాపారం కూడా సత్తుపల్లి పరిసర మండలాల్లో జోరుగా సాగుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద మొత్తంలో గుట్కాలను సత్తుపల్లికి తెప్పించటంలో ఒ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. అక్రమంగా గుట్కా వ్యాపారం సాగిస్తున్న రిటైల్ వ్యాపారులు కొందరు రోజుకు సగటున రూ. వెయ్యి వరకూ సంపాదిస్తున్నారని సమాచారం. ప్యాకెట్‌ను రూ.పది నుంచి రూ.15వరకూ విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పోలీసులు తనిఖీలు నిర్వహించి కేసులు పెడుతున్నా, గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

20 పాస్‌పుస్తకాలు నకిలీవిగా గుర్తింపు

- నాగుపల్లిలో కొనసాగుతున్న తనిఖీ

దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో పాస్‌పుస్తకాల తనిఖీ కొనసాగుతోంది. శుక్రవారం ఆంధ్ర బ్యాంకు నాగుపల్లి శాఖలో 20 పాస్ పుస్తకాలు నకిలీవిగా గుర్తించారు. మరో మూడు పుస్తకాల్లో ఫోర్జరీ సంతకాలున్నాయని దమ్మపేట డెప్యూటి తహసీల్దార్ రామక్రిష్ణ చెప్పారు. ఇప్పటికే నాగుపల్లికి చెందిన పలువురు రైతులు సుమారు 17 పాస్‌పుస్తకాలను అసలైనవో, నఖిలీవో తేల్చాలని పోలీసులను ఆశ్రయించారు. వీటిని ఎస్‌ఐ ప్రవీణ్ తహసీల్ కార్యాలయంలోని 1-బీతో సరిపోల్చగా నఖిలీవని గుర్తించినట్లు సమాచారం. వీటిని పోర్జరీ చేసింది. గతంలో నాగుపల్లి వీఆర్‌ఓగా పని చేసి ప్రస్తుతం సత్తుపల్లి మండలంలో వీఆర్‌ఓగా పనిచేస్తున్న వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

బతుకుదెరువుకు వచ్చి మృత్యుఒడికి..

వివాహం జరిగిన ఏడాదికే ప్రమాదం

మృతుడిది సూర్యాపేట జిల్లా



సతీష్ (ఫైల్)

రఘునాథపాలెం: క్వారీలో డ్రిల్లింగ్ చేస్తుండగా బండరాళ్లు కింద పడి రూదీని సతీష్(23) అనే యువకుడు మృతిచెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా అర్వపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు, వారి బావ పాండురంగాపురం వద్ద ఉంటున్నారు. క్వారీలో పనులకు వెళ్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం క్వారీలో పేలుళ్లు జరిపేందుకు ముగ్గురు వెళ్లారు. అక్కడ పేలుళ్ల ధాటికి బండరాళ్లు జారి కిందకు వస్తున్న క్రమంలో మృతుడి అన్న అంతయ్య, బావ రవి తప్పించుకోగా సతీష్ మీద పడింది. అక్కడికక్కడే మృతిచెందాడు. రాళ్లు ఇష్టానుసారం ఉంచడం ద్వారానే ప్రమాదం జరిగిందని కుటుంబసభ్యులు, వడ్డెర సంఘం నాయకులు నిరసన వ్యక్తంచేశారు.

వివాహం జరిగిన ఏడాదికే

సతీష్‌కు ఏడాది క్రితం శిరీషతో వివాహం జరిగింది. ఆమె గర్భిణీ కావడంతో సూర్యాపేటలో ఉంటోంది. బతుకు దెరువు కోసం వచ్చి అనంత లోకాలకు వెళ్లావా అంటూ చెల్లి రోదిస్తుండటం పలువురికి కంటతడి పెట్టించిది.

ప్రధానోపాధ్యాయుడిపై పోస్కో కేసు

- విద్యార్థినులపట్ల అసభ్య ప్రవర్తన
- బోనకల్‌లో తల్లిదండ్రుల ఆందోళన
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



హెచ్‌ఎంను నిలదీస్తున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

బోనకల్: పాఠశాలను ఉన్నతంగా నడిపించి విద్యాభివృద్ధికి కృషి చేయాల్సి ఓ ప్రధానోపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయంపై తల్లిందండ్రుల ఫిర్యాదుతో పోలీసులు పోస్కో కేసు నమోదు చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగాదుగ్గిరాల రమణయ్య రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నాడు. గతనెల 28,29తేదిలలో 8వతరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినులపై వేర్వేరుగా వేధింపులకు పాల్పడ్డాడు. వారు ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పారు. సమాచారం హెచ్‌ఎంకు తెలవడంతో గత నెల31 నుంచి 10వరకు మెడికల్ లీవు పెట్టాడు. తిరిగి పాఠశాలకు శుక్రవారం ఆయన వచ్చారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి నిలదీశారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు దిగుతుండగా హెచ్‌ఎం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఆ తరువాత తల్లిదండ్రులు కూడా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి హెచ్‌ఎంపై లైగింక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ వరాల శ్రీనివాస్ విచారణ అనంతరం హెచ్‌ఎం రమణయ్యపై పోస్కో చట్టం కింద కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ల బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న




కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	00

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	00
వందగదుల సదనం	62	00
శ్రీరామ సదనం	18	00
టీటీడీ సదనం	26	00
సౌమిత్రి సదనం	30	00



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,900	4,600	5,000
మిర్చి	2,500	3,600	5,000
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,650	3,900	4,045
పెసలు	3,500	4,100	4,375
మొక్కజొన్న	-	-	-
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	32
కొత్తగూడెం	26	31

ఘనంగా శ్రీనివాస కల్యాణం

భారీగా తరలివచ్చిన భక్తులు ● ఆకట్టుకున్న సంగీత కార్యక్రమాలు ● టీటీడీ ఆధ్వర్యంలో గార్లొడ్డు ఆలయంలో వేంకటేశుని కల్యాణం

ఏన్కూరు: ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని గార్లొడ్డు శ్రీలక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి కల్యాణాన్ని తిరుపతిలో చూడలేని వారు గార్లొడ్డులో కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. సాయంత్రం నాలుగుగంటల నుంచి ఐదుగంటల వరకు అన్నమాచార్యుల కళాబృంద సభ్యులు సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఐదుగంటల నుంచి ఆరుగంటల వరకు హరికథ, ఆరుగంటల నుంచి సంగీత కార్యక్రమాలతో కూడిన శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీనివాస కల్యాణాన్ని వైభవంగా జరపటంతో భక్తజనం ఆధ్యాత్మికతతో పులకించిపోయారు. టీటీడీ నుంచి వచ్చిన వేదపండితులు, అర్చకులు శ్రీనివాస కల్యాణాన్ని ఘనంగా జరిపారు. టీటీడీ ధార్మికపరిషత్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాములు, డీఆర్వో శ్రీనివాస్, స్థానిక తహసీల్దార్ ఎన్.అరుణ, ఆలయ మేనేజర్ సూర్యప్రకాశరావు, మండలస్థాయి అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



హోమం నిర్వహిస్తున్న అర్చకులు



మంగళసూత్రం చూపిస్తున్న అర్చకులు



కల్యాణానికి హాజరైన భక్తులు

నేడు జడ్పీ సమావేశం

ఖమ్మం కలెక్టరేట్ : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరగనుంది. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్యం, విద్య, వ్యవసాయం అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. ఎరువుల అవసరం, నిల్వలు, ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు, విద్యార్థులకు యూనిఫాంలు, వసతి గృహాల్లో భోజన మెనూ, సౌకర్యాలు, పాఠశాలలు, హాస్టళ్లలో సన్నబియ్యం అందుతున్న తీరు, కొత్తగా ఏర్పాటు చేసిన మైనారిటీ, బీసీ, ఎస్సీ గురుకులాల్లో కనీస మౌళిక వసతులు లేక పోవడంపై చర్చకు ప్రధానంగా దృష్టిపెట్టే అవకాశం ఉంది. ఈ సమావేశానికి ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో ఉన్న జడ్పీ పరిధిలోని మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

తుమ్మలకు భద్రాద్రి రామయ్య ఆశీస్సులు: టీఆర్ఎస్



తుమ్మలను కలిసిన భద్రాద్రి నాయకులు

భద్రాచలంటౌన్: అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాద్రి రాముడి ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని భద్రాచలం టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానె రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ బాలసానితో కలిసి టీఆర్ఎస్ నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా పలకరించేందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు యశోద నగేష్, జిల్లా నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, ఆలీంఖాన్, మండల పార్టీ కార్యదర్శి చింతాడి చిట్టిబాబు, మండల ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, యూత్ అధ్యక్షుడు రత్నం రజనీకాంత్, ఏఎంసీ డైరెక్టర్లు కృష్ణ, రామకృష్ణ, ఆనంద్, నవీన్, మహిళ అధ్యక్షురాలు ముంతాజ్, సీతామహాలక్ష్మి, భారతి, వెంకటమ్మ పాల్గొన్నారు.


ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పది హేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !



- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్


తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!!



ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

నిర్లక్ష్యమేల?

● ఎరువుల కొనుగోలుకు ఆధార్ అనుసంధానం ఎన్నడో?

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)

ఎరువుల సబ్సీడీ సొమ్ము దుర్వినియోగమవకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సాగులో ఉన్న పంటల ఆధారంగా ఎరువులను అందించడమే కాకుండా ఆధార్ అనుసంధానంతో ఎరువుల నుసరఫరా చేసే దిశగా చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే రాయి తీ డబ్బులను ఎరువుల కంపెనీలకు ఇస్తే వారు విక్రయంలో రాయితీని మినహాయించుకుని డీలర్లకు ఎరువులు సరఫరా చేస్తు న్నారు. డీలర్లు రైతులను ఎరువుల లేవని తిప్పుకోవడం, బ్లాక్‌లో విక్రయించడం లాం టి చర్యలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. ఇలాం టి అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఆధా ర్ అనుసంధానంతో ఎరువుల అమ్మకాలు కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. ఆ క్రమంలోనే అమ్మకాలు అమల్లోకి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేశాయి. కానీ జిల్లాలో మాత్రం నేటి వరకు అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

అధిక ధరలకు విక్రయాలు..

జిల్లాలో ఉన్న కొందరు ఎరువుల వ్యాపారులు తమకు ఇష్టం వచ్చిన ధరలకు ఎరువులను విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో మండలంలో ఒక్కో రేటు ఉండటమే వారు అధిక ధరలకు విక్రయిస్తున్నారనడానికి నిదర్శనం. ఉదాహరణకు యూరియాను తీసుకుంటే ఖమ్మం రూరల్ మండలంలోని ఓ దుకాణంలో రూ.298కి, చింతకాని మండలంలో రూ.300 కు, మరో చోట రూ.295కు విక్రయిస్తున్నారు. వాస్తవానికి యూరియా బస్తా ఖరీదు రూ.285 ఎమ్మార్పీ ఉండటం గమనార్హం. ఇక రూ.850 ఉన్న 20-20ను ఒక ప్రాంతంలో రూ.870కు విక్రయిస్తుండగా, మరో ప్రాంతంలో రూ.920కు అమ్మకాలు సాగిస్తున్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా ఉన్న రేట్లకు ఎరువులను అమ్మకాలు సాగిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వ్యా ప్తంగా పదుల సంఖ్యలో వ్యాపారులు ఎమ్మార్పీని తుంగలో తొక్కి అక్రమార్జన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకే ఆధార్‌తో అనుసంధానం చేయాలని నిర్ణయించారు.

ఒక్క కార్డు కూడా అనుసంధానం కానివైనం...

జిల్లాలో మొత్తం 2, 39, 620 మంది రైతులున్నారు. ఆయా రైతులకు సంబంధించి వేసిన పంటలకుగాను ఈ ఏడాదికి సంబంధించి ఖరీఫ్‌లో మొత్తం 1,12,982 మెట్రిక్ టన్నులు ఎరువుల అవసరం ఉంది. కాగా అందులో యూరియా 50,132 మెట్రిక్ టన్నులు, డీఏపీ 10,311, ఎంవోపీ 6,089, కాంప్లెక్స్ ఎరువులు 45,031, ఎస్ఎస్‌పీ 1419 మెట్రిక్ టన్నులు కావాల్సి ఉంది. రబీలో మొత్తం 28,054 మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరం ఉన్నాయి. వాటిలో యూరియా 11,686, డీఏపీ 4,674, ఎంవోపీ 4,683, కాంప్లెక్స్ 7,011 అవసరమున్నాయి. జూన్ నెలలో 13,884 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉండగా రైతులు 11,200 మెట్రిక్ టన్నుల ఎరువులను కొనుగోలు చేశారు. జులైలో మొత్తం 29, 281 మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ఇప్పటి వరకు 3,400 మెట్రిక్ టన్నుల ఎరువులను కొనుగోలు చేశారు. కాగా ఆగస్టులో 29, 428, సెప్టెంబరులో 17,517, అక్టోబరులో 16,739 మెట్రిక్ టన్నుల ఎరువులు కావాల్సి ఉంది. కాగా ఈ ఏడాది నుంచే రైతులకు ఎరువుల అమ్మకాలకు సంబంధించి ఆధార్ అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందు కుగాను మే నుంచి మొదలు పెట్టి జులై 31లోపు ఆయా రైతులందరి ఆధార్‌కార్డులను అనుసంధానం చేయాలని నిర్ణయించారు. కాగా నేటి వరకు కూడా ఒక్క రైతులకు సంబంధించిన ఆధార్‌కార్డును అనుసంధానం చేయలేదంటే అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

వెబ్‌ల్యాండ్ ఆధారంగా పంపిణీ...

రైతుల పంటల సాగును, భూముల వివరాలను రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఇప్పటికే వెబ్‌లాండ్‌లో నిక్షిప్తం చేసేందుకు చర్యలు చేపట్టారు. రైతు సర్వే సంఖ్య ఆధారంగా ఆధార్ అనుసంధానం చేసి ఈ పాస్ యంత్రాల్లో రైతుల వివరాలను కూడా పొందుపరుస్తారు. రైతు వేలిముద్ర వేయగానే అతని వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయి. ఇందుకోసం రైతులకు అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయాలి. కానీ నేటి వరకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడమే కాక, రైతులకు సంబంధించి ఆధార్ అనుసంధానం చేయడంలో జాప్యం జరగడంతో ఎరువుల అక్రమాలకు అడ్డుకట్ట ఎలా పడుతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ ఖరీఫ్ నుంచే ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలు జరపాలని నిర్ణయించినా నేటికీ ఆధార్ అనుసంధాన ప్రక్రియ ప్రారంభం కాకపోవడం కారణంగా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

సబ్సిడీ సొమ్ముపై అయోమయం...

రైతులకు ఈపాస్ విధానం ద్వారా ఎరువులు, విత్తనాల సబ్సిడీ నగదును జమ చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రైతులు మాత్రం అయోమయంలో పడుతున్నారు. ఇప్పటికే ఆధార్ అనుసంధానంతో గ్యాస్ సిలిండర్ల సబ్సిడీ బ్యాంకు ఖాతాల్లోకి వస్తాయని చెబుతున్నా... చాలావరకు సబ్సీడీ ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. తొలుత పూర్తిస్థాయిలో డబ్బు చెల్లించి సబ్సిడీ డబ్బు కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంటుందని రైతులు ఆందోళన చెందుతుండగా.. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన చెందొద్దని సూచిస్తున్నారు. ఈ నెల చివరి నుంచి అనుసంధాన ప్రక్రియ ప్రారంభిస్తామని చెబుతున్నారు.

రిటైల్ దుకాణాల్లో రేషన్ బియ్యం..

● సన్నరకం బియ్యం పేరుతో విక్రయాలు

● అందమైన ప్యాకింగ్‌తో మాయాజాలం

సత్తుపల్లి: పేదల బియ్యం పక్కదారి పడుతున్నాయి. రిటైల్ దుకాణాల్లో విరివిగా లభ్యమవుతున్నాయి. కొందరు వ్యాపారులు రేషన్ బియ్యాన్ని యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. అయినా అధికారులెవరూ పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యాన్ని సాధారణ బియ్యంగా చూపుతూ ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. సత్తుపల్లి పట్టణంలో కొందరు వ్యాపారులు కల్లూరు, కృష్ణా జిల్లా తిరువూరు ప్రాంతాల నుంచి తెచ్చిన రేషన్ బియ్యాన్ని ఆకర్షణీయమైన బస్తాల్లో ప్యాకింగ్ చేసి.. వినియోగదారులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రేషన్ బియ్యం పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తున్న కొందరు మిల్లర్లు వాటిని పాలిష్ చేయించి సన్నబియ్యంగా మార్చి ప్యాకింగ్ చేసి రిటైలర్లకు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు బియ్యం కొనుగోలు చేసిన రిటైల్ వ్యాపారులు కొందరు అధిక ధరలకు వీటిని విక్రయిస్తున్నారు. 25కిలోల సన్నరకం బియ్యం ధర కనిష్ఠంగా రూ.1150కు విక్రయిస్తున్నారు. పాత బియ్యం అంటూ పాలిష్ చేసిన రేషన్ బియ్యం 25కిలోల బస్తాలను రూ.1150 నుంచి రూ.1250 వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు వ్యాపారులు సాధారణ బియ్యంలో రేషన్ బియ్యం కల్తీ చేసి భారీగా విక్రయాలు సాగిస్తున్నారని బియ్యం కొనుగోలు చేసిన వారు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం వండిన తరువాత ముద్దగా అవుతుండటంతో పాటు పాలిష్ వేసిన బియ్యం తేడా తెలిసిపోతోందని అంటున్నారు. సత్తుపల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోకి కల్లూరు ప్రాంతం నుంచి ఆకర్షణీయమైన బస్తాల్లో ఈ బియ్యాన్ని తెచ్చి రిటైలర్లకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాటిని తీసుకుంటున్న రిటైలర్లు.. కర్నూలు బియ్యం పేరుతో స్థానికులకు అంటగడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. మరి కొందరు రిటైల్ వ్యాపారులు బహిరంగంగానే దుకాణాల్లో పాలిష్ చేసిన రేషన్ బియ్యం విక్రయిస్తున్నారని సమాచారం. సత్తుపల్లి ప్రాంతంలో యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాపై పూర్తి స్థాయి విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

వైరా ఐఎంఎల్ డిపోలో..

ఆగిన అభివృద్ధి..!

● నిలిచిన రూ.2.56కోట్ల పనులు

● ఇంజనీరింగ్ అధికారి వివాదాస్పద ఆదేశాలే కారణం..?

వైరా: ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత కార్యనిర్వాహక అధికారిపై ఉంటుంది. అయితే.. వైరాలోని ఉమ్మడి ఖమ్మంజిల్లాకు చెందిన ఐఎంఎల్ డిపోలో రూ.2.56కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారి వివాదాస్పద నిర్ణయాలతో నిలిచి పోయాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలోని పది ఐఎంఎల్ డిపోల్లో అభివృద్ధి పనులు చేపట్టగా.. ఒక్క వైరాలోని ఖమ్మం ఐఎంఎల్ డిపో పనులు మాత్రమే మిగిలిపోయాయి. ఈ పనుల విషయంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారి, ఐఎంఎల్ డిపో అధికారుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందని సమాచారం. ఎస్టిమేట్, టెండర్లలో జరిగిన ఒప్పందాలకు విరుద్ధంగా నిర్మాణాలు చేయాలని సదరు ఇంజనీరింగ్ అధికారి ఆదేశించడమే వివాదానికి కారణమైందని తెలుస్తోంది. ఇప్పటికే.. ఆరు అడుగుల ఎత్తుతో పిల్లర్లు, ఒక అడుగు సైజుతో అడుగుభాగంలో కాంక్రీట్ బీమ్ నిర్మించారు. ఆ బీమ్ పైనుంచి తొమ్మిది అంగుళాల మందంతో ఇటుకలతో ఆరు అడుగుల ఎత్తులో ప్రహరీ నిర్మించాల్సి ఉంది. అయితే.. ఎస్టిమేట్ అగ్రిమెంట్‌లో ఉన్న దానికి భిన్నంగా తొమ్మిది అంగుళాల మందాన్ని తగ్గించి నాలుగు అంగుళాల మందంతో మూడుఅడుగుల ఎత్తువరకే ప్రహరీగోడ నిర్మించాలని టీఎస్ఎంఎస్ఐడీసీ ఈఈ లక్ష్మీనారాయణ ఆదేశించారు. అయితే.. ఎస్టిమేట్ అగ్రిమెంట్‌కు భిన్నంగా ప్రహరీ మందం, ఎత్తు తగ్గించటాన్ని ఐఎంఎల్ డిపో అధికారులు తీవ్రంగా వ్యతిరేకించారు. అగ్రిమెంట్‌కు విరుద్ధంగా చేసే నిర్మాణాన్ని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. నాలుగు అంగుళాల మందంతో ప్రహరీగోడ నిర్మిస్తే ఇది ఎంతవరకు పటిష్ఠంగా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. ఎత్తు మూడు అడుగులే ఉంటే ఉపయోగమేమిటని కూడా నిలదీస్తున్నారు. దీనికంటే ఇనుప ముళ్లతీగె వేసుకోవడం మంచిదని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రూ.45లక్షలతో చేపట్టిన ప్రహరీ నిర్మాణం ముందుకు సాగటం లేదు. గత 15రోజుల నుంచి అసంపూర్తిగా నిల్చిపోయింది. ఈ గోదాములకు సంబంధించిన పాతరేకులను మొదట రూ.11లక్షలతో వేలం వేయాలని నిర్ణయించిన సదరు అధికారి.. ఆ తర్వాత రెండోసారి రూ.ఎనిమిది లక్షలకు, మూడోసారి రూ.ఐదులక్షలకు, నా ల్గోసారి రూ.మూడు లక్షలకు విక్రయించేవిధంగా ప్రకటనలు ఇచ్చి ఎవరూ ముందుకురాకపోవడంతో చివరికి రూ.1.20లక్షలకు మాత్రమే వాటిని వేలం ద్వారా విక్రయించారు. ఆ అధికారి నిర్ణయాలు, పనితీరుకు ఈ రేకుల వేలం ద్వారా వచ్చిన రూ.1.20లక్షలే నిదర్శనమని ఐఎంఎల్‌డిపో వారు ఎద్దేవా చేస్తున్నారు. ఈ విషయమై ఈఈని వివరణ కోసం 'ఆంధ్రజ్యోతి' ఫోన్ ద్వారా సంప్రదించగా.. తాను తీరికలేకుండా ఉన్నానని, ఏమీ మాట్లాడనని సమాధానమిచ్చారు.



ముందుకు సాగని ఐఎంఎల్ డిపో గోదాం మరమ్మతులు



హైవేల పనుల్లో జాప్యంపై

మంత్రి తుమ్మల సీరియస్

● భూసేకరణకు షెడ్యూల్ సిద్ధం చేయాలి ● హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష



హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం కలెక్టరేట్: రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జాతీయ రహదారుల నిర్మా ణం పై రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులపై సీరియస్ అయ్యారు. గతేడాది నుంచి కేంద్రం అనుమతించిన రహదారులకు అభివృద్ధికి బదిలీ చేసిన ఐదు రాష్ట్రీయ రహదారుల పనులకు సంబంధించిన డీపీఆర్‌లను నివేధించడం లోనూ ఆలస్యం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ని తన నివాసంలో జాతీయరహదారుల అధికారులు, సింగరేణి అధికారులతో సమీక్షించారు. 'ఎన్నో అవస్థలు పడి రోడ్లకు అనుమతులు, నిధులు తెస్తుంటే మీరు మాత్రం అలసత్వం వహిస్తున్నారు... ఇలా అయితే ఎలా?' అంటూ మండిపడ్డారు. 15 రోజుల్లో రహదారులకు భూసేకరణ ప్రణాళిక షెడ్యూల్‌ను సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల్లో రహదారులతో పాటు ఖమ్మం జిల్లాకు సంబంధించి కోదాడ - ఖమ్మం 40 కిలోమీటర్లకు గాను రూ.వెయ్యి కోట్లు విడుదల చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిధులు విడుదల చేసి ఆరు నెలలవుతున్నా.. పనుల పురోగతిపై శ్రద్ధ చూపడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూసేకరణ షెడ్యూళ్లను కలెక్టర్లు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మిగిలిన జాతీయ రహదారుల నిర్మాణంలోనూ రాష్ట్ర రహదారుల నిర్మాణంలోనూ అవసరమైన భూసేకరణను కూడా చేపట్టాలన్నారు. ప్రధాన కార్యదర్శి స్థాయిలో జిల్లా కలెక్టర్లతో భూసేకరణపై వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల సంస్థ అధికారిణి వసంత మాట్లాడుతూ జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ విధాన పరంగా పట్టణాలకు బైపాస్‌లను వ్యతి రేకిస్తోందని మంత్రికి వివరించారు. భూసేకరణబారం నుంచి వెసులుబాటు వ్యయ పరిమితులకు లోబడి పాత రహదారినే ఎక్కువగా ఉపయోగించే విధంగా ఎలైన్‌మెంట్లను రూపొందించినట్లు మంత్రికి వివరించారు. జిల్లాలోని పాలేరు, కూసుమంచి, జీళ్లచెరువు, ఖమ్మం, వైరా తల్లాడ, కల్లూరు సత్తుపల్లి గంగారం వంటి ప్రాంతాల్లో బైపాస్‌ల ఏర్పాటుకు ఇబ్బందులున్నాయని వివరించారు. ప్రజలకు భూసేకరణ కట్టడాల కూల్చివేత లాంటి ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారులపై ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా ఖమ్మం - సూర్యాపేట, ఖమ్మం - అశ్వారావుపేట రహదారులపై ఎలైన్‌మెంట్‌ను రూపొందించాలని కోరారు. వీలైన ప్రాంతాల్లో పట్టణాల్లోనే బైపాస్‌లను ఏర్పా టు చేయాలని జాతీయ రహదారుల అధి కారులను ఆదేశించారు. అవసరమనుకుం టే రైల్వే , సింగరేణి, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సమా వేశాలను నిర్వమించి రహదారుల నిర్మాణా లను వేగవంతం చేయాలని మంత్రి సూ చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వివి ధ జాతీయ రోడ్లకు గాను 1,881.399 హెక్టా ర్ల భూమి అవసరం ఉంటుందని అధికారులు అంచనాలను మంత్రి తుమ్మలకు తెలిపారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫైర్‌సేఫ్టీపై అవగాహన

మధిర: మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫైర్‌సేఫ్టీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బి.జయదాసు మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగివుండాలన్నారు. వారి కుటుంబసభ్యులకు కూడా ప్రమాదాల నివారణ, ముందస్తుగా చేపట్టాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలన్నారు. సన్‌రైజ్ ఫౌండేషన్ ఆర్గనైజర్ భాస్కర్ వివిధరకాల ఫైర్‌సేఫ్టీ పరికరాల వినియోగం గురించి వివరించారు. కార్యక్రమంలో పీవో యు.కృష్ణ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై 11వ సోషల్ ఆడిట్

ఎర్రుపాలెం: మండలంలోని మాముసూరు గ్రామంలో ఉపాధి పనులపై సర్పంచ్ రమణారెడ్డి అధ్యక్షతన గ్రామసభలో పదకొండవ సామాజిక తనిఖీని శుక్రవారం డీఆర్‌పీ సుశీల నిర్వహించారు. ఉపాధి పథకం నిధులద్వారా పదకొండులక్షల ఏభై వేల రూపాయల ఖర్చుతో నాలుగురోడ్లు, పదమూడు ఇంకుడుగుంతల నిర్మాణం చేసినట్లు గుర్తించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు శారమ్మ వీసీఏలు శోభన్‌బాబు, చిన్నబాబు రాజేశ్వరావు, విజయ, టీఏలు లక్ష్మయ్య, స్వర్ణలత పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవాలి

ముదిగొండ: ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు సాంకేతిపరమైన విద్యను అందిపుచ్చుకోవాలని చైతన్యసారథి సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బిక్కసాని పూర్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక విద్య ఎంతో అవసరమని, దాన్ని నేర్చుకోవాలని సూచించారు. కళాశాలలో చదివే విద్యార్థులకు ఎంసెట్, నీట్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని అటువైపే వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు నళినిశ్రీ, లైబ్రేరియన్ ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పూర్ణ

గుడుంబా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం గ్రామానికి చెందిన ఇనపనూరి లలిత కుటుంబానికి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రెండు లక్షలరూపాయల ఆర్థిక సహాయంతో కిరాణా షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా మధిర ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ గుడుంబా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక చేయూతలో భాగంగా లలితకు కిరాణా షాపును ఏర్పాటుచేయటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



కిరాణాషాపు ప్రారింభిస్తున్న దృశ్యం

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థులు

ఎర్రుపాలెం: మండలకేంద్రం ఎర్రుపాలెం ఎస్‌జేకేఎం కళాశాలలోని నలుగురు విద్యార్థులు కేంద్రప్రభుత్వ మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ జమలాపురపు కిషన్‌రావు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో గతసంవత్సరం ఇంటర్ చదివిన విద్యార్థులు సైన్స్ విభాగంనుంచి కె.హరిసత్యప్రసాద్, యం.వినయ్‌చారి, కామర్స్ విభాగం నుంచి నాగలక్ష్మి, కోకిల ఎంపికైనట్టు పేర్కొన్నారు. ఈవిద్యార్థులకు గ్రాడ్యు యేషన్ విభాగంలో మూడు సంవత్సరాలపాటు నెలకు వెయ్యిరూపాయలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విభాగంలో నెలకు రెండువెల రూపాయల చొప్పున ఉపకార వేతనంగా పొందటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డి.సత్యనారయణరెడ్డి, కరస్పాండెంట్, డి.అలవేలు, శ్యామ్‌ప్రపాద్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' పేరుతో దారి మళ్లుతున్న ఇసుక

గ్రామాలలో ట్రాక్టర్ ఇసుక రూ.5వేల పైమాటే ప్రొద్దుటూరులో ట్రాక్టర్ పట్టివేత

చింతకాని: మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. చిన్నమండవ మున్నేరు నది నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సరఫరా చేయాల్సిన ఇసుకను దళారులు ట్రాక్టర్ ఇసుక రూ.5వేలకు పైగా మధ్యలోనే అమ్ముకుంటున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఓ ఇంటివద్ద డబుల్ బెడ్‌రూం ఇంటికోసమని తరలించిన ఇసుక పక్కదారి పడుతుండగా రెవెన్యూ అధికారులు పట్టుకొని ట్రాక్టర్‌ను పోలీసులకు అప్పగించారు. ఇళ్ల నిర్మాణాలకు మంజూరైన ఇసుకపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో అదేఅదునుగా భావించిన కొంతమంది దళారులు అమ్ముకొని లక్షలాది రూపాయాలు దండుకుంటున్నారు. కొణిజర్ల, టేకులపల్లి తదితర మండలాలలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇసుక దారి మళ్లుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా ఏర్పాటుచేయాలని పలువురు కోరుతున్నారు.

ఇసుకపై నిఘా పెడుతున్నాం..
తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు

డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఇసుక రవాణాపై ఎప్పటికప్పుడు నిఘా పెడుతున్నామని స్థానిక తహసీల్దార్ కారుమంచి శ్రీనివాసరావు తెలిపారు. ప్రొద్దుటూరులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అప్పారావు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్‌పై పోలీస్‌స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

ఘనంగా కుంకుమ పూజలు

మధిర టౌన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా మధిరలోని అన్ని వైష్ణవ ఆలయాల్లో ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మధిర టుటౌన్‌లోని బంజారాకాలనీ శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం సంకటచతుర్థశ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు గంగవరపు వీరారెడ్డి, నాగిరెడ్డి, కటకం నర్సింహారావు, ఆవుల శ్రీను, అర్చకులు శ్రీనివాసుల అనంతాచార్యులు పాల్గొన్నారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వర్తకసంఘం కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కూడా కుంకుమార్చన పూజల్లో మహిళలు పాల్గొన్నారు.



కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

చెక్కు అందజేత

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో శుక్రవారం కార్యకర్తల సంక్షేమ నిధి కింద ఇమ్మడి శ్రీను కుటుంబసభ్యులకు రూ.2లక్షల చెక్కును టీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను ఆదుకోనేందుకు సీఎం కేసీఆర్ సంక్షేమనిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీను రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని ఆదుకొనేందుకు బీమా చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లింగాల కమల్‌రాజ్, బందం శ్రీను ,ప్రదీప్, సత్యనారాయణ, డేవిడ్, సర్పంచ్ శాఖముడి రాజశేఖర్, ఉపసర్పంచ్ మోదుగల నాగేశ్వరావు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన ఉండాలి

● డీఎంహెచ్‌వో కొండలరావు

ముదిగొండ: పరిసరాలు మనవనే భావన ప్రతిఒక్కరిలో కలగాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండలరావు సూచించారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతతోపాటు స్వచ్ఛమైన నీరు తాగుతూ ఎక్కడా నీటినిల్వ, చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడు ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. ప్రతి మనిషీ పరిశుభ్రతతోపాటు మానసికంగా పరిశుభ్రంగా ఉన్నప్పుడు వ్యాధులు తమ దరిచేరవన్నారు. చిన్నచిన్న చిట్టికథలు చెప్పి అందరినీ ఆకర్షించేలా ఆయన మాట్లాడారు. డీపీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎక్కడా నీరు నిల్వలేకుండా ప్రజల్లో చైతన్యం వచ్చేట్టు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. దోమల నిర్మూలనపై అనేక చర్యలు తీసుకొని మరుగుదొడ్లు నూటికి నూరుశాతం పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డీఎంవో రాంబాబు, ఎంపీపీ పసుపులేటి లక్ష్మీ, జడ్పీటీసీ మందరపు నాగేశ్వరరావు, ఐకేపీ అధికారి వసంతసేన, వైద్యాధికారులు డాక్టర్ రాధికరాణి, డాక్టర్ శ్రీకాంత్, ఎంపీడీవో నర్మద, ఈవోఆర్డీ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ కొండలరావు

జ్వర బాధితులకు వైద్యపరీక్షలు

ఇంటింటి సర్వేతో రోగుల గుర్తింపు

చింతకాని: మండలపరిధిలోని నాగులవంచ గ్రామంలో శుక్రవారం విషజ్వరాల భాదితులను స్థానిక వైద్యుడ డాక్టర్ వి.సుబ్బారావు పరీక్షించి వారి నుంచి రక్త నమూనాలు స్వీకరించారు. గ్రామంలో విషజ్వరాలు వస్తుండడంతో అప్రమత్తమైన పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది తమ సిబ్బందితో గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి జ్వర పీడుతులను గుర్తించి వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో టైర్లు ,కొబ్బరి బొండాలు వంటి వాటిల్లో నిల్వ ఉన్న నీటిని అదికారులు తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కూలీలతో పారుశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వివరించారు. గ్రామంలో చికెన్ దుఖణాలు, హోటల్స్‌కు శుభ్రత పాటించాలని నోటీసులు ఇచ్చిన్నట్టు వెల్లడించారు. పాత ఇనుప సామాన్లు షాపుకు వెంటనే ఉన్న సామాన్లను బయటకు తరలించాలని లేకుంటే గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకొని వేలం వేస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించిన్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాన్ని ఎంపీడీవో నవాబ్‌పాషా, ఈవోఆర్డీ రామయ్య సందర్శించారు. విషజ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పడిశాల లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు పాము మరియమ్మ గ్రామస్థులు వంకాయలపాటి సత్యం, అలస్యం రవి, అనగాని యల్లయ్య, తోటకూరి వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో టైర్లలలో నిల్వ ఉన్న నీటిని పారబోస్తున్న దృశ్యం

సినిమాలు

మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
● వాసవి	లై

ఆంధ్రజ్యోతి
13
వైరా
శనివారం 12 ఆగస్టు 2017
వైరా • ఏన్కూరు • కారేపల్లి • కొణిజర్ల

చీమలపాడులో బాగం వర్ధంతి సభ

కారేపల్లి: సీపీఐ మండల మాజీ కార్యదర్శి బాగం నారాయణ మూడోవ వర్ధంతి శుక్రవారం చీమలపాడులో జరిగింది. ఈకార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బాగం హేమంత్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసంద ర్భంగా మాట్లాడుతూ మండలంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషిచేశారన్నారు. ఈకార్యక్రమంలో వైరా డివిజన్ కార్యదర్శి ఎర్రబాబు, జిల్లా మహిళనాయకురాలు ఏపూరి లతదేవి, మండల కార్యదర్శి ధన్‌రాజ్, టీఆర్ఎస్ మండల కార్యదర్శి అడ్డగోడ అయిలయ్య, మాధవ్, సుధాకర్, వెంక టేశ్వర్లు, విజయలక్ష్మీ, కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల గురుకులం


విద్యార్థినులు ఈ నీటినే వినియోగిస్తున్నారు

కనీస సౌకర్యాలు లేక విద్యార్థినుల అవస్థలు ● 168 మందికి మూడే మరుగుదొడ్లు ● తాగునీటికి సమస్యే ● ఉండలేమంటున్న విద్యార్థినులు

ఆంధ్రజ్యోతి పరిశీలన

కేజీ టూ పీజీ విద్య కోసం అన్ని సౌకర్యాలతో గురుకులాలు ఏర్పాటు చేస్తాం. కార్పొరేట్‌కు దీటుగా విద్య నందిస్తాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తాం. ఇదీ ప్రభుత్వం గురుకులా లు ప్రారంభించే సమయంలో చెప్పిన మాట. కాని చెప్పిన మాటలకు వాస్తవ పరిస్థితులు వేరుగా ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థిను లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదీ కారేపల్లిలో ఏ ర్పాటుచేసిన బాలికల గురుకుల విద్యాలయంలో పరిస్థితి.

-కారేపల్లి


168మంది విద్యార్థులకు ఉన్నవి ఈ మూడు మరుగుదొడ్లే


పనిచేయని ఫ్యాన్లు

సమస్యలివిగో..

కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన బీసీ బాలికల గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. పాఠశాలను 'ఆంధ్రజ్యోతి' సందర్శించగా విద్యార్థినులు తమగోడు వెల్లబోసుకున్నా రు. గురుకులంలో మొత్తం 168 మందికి పైగా విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి కేటాయించిన గదులలో విద్యుత్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన

ఫ్యాన్లు ఉన్నా అవికూడ పనిచేయడంలేదు. 168 విద్యార్థులకు కేవలం మూడు బాతురూం లు, మూడు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. వాటికి కూడ తలుపులు లేవు. పైఅంతస్తులో హాస్టల్ గదులు ఏర్పాటు చేశారని, కింది అంతస్తులో మరుగుదొడ్లు వున్నాయని కిందికి రావాలంటే తీవ్ర ఇ బ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కాగా విద్యుర్థులకు కళాశాల మైదానంలో ఉన్న పురాతన వ్యవసాయబావిలలో నీటిని వాడుకోవడంతో పాటు తాగేందు కు వినియోగిస్తున్నా రు.దీంతో విద్యార్థులు రోగా ల బారిన పడుతున్నారు. ఇటివల పాఠశాల వద్దకు వచ్చిన తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ రాణికి విద్యార్థిను లు తమ గోడు వెళ్లబోసుకున్నారు. పాఠశాలలో సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.

పాఠశాలను ఇక్కడ నుంచి తక్షణమే వేరే ప్రాంతానికి తరలించాలి

సుశీల, గురుకుల ప్రిన్సిపాల్

ఇక్కడ సమస్యలను సెక్రటరీ, వైరా ఎమ్మెల్యేలకు వివరించాను గురుకులంలో సమస్యలపై గురుకుల కళాశాలల సెక్రటరీకి వివరించాను. సౌకర్యలు లేకపోవడంతో విద్యార్థులు, మరోవైపు వారి తల్లిదండ్రులు తమతో ఘర్షణలకు దిగుతున్నారు. విద్యుత్, సౌకర్యం సరిగా లేదు, మూడు మరుగుదొడ్లతో విద్యార్థులు అవస్థపడుతున్నారు. మినరల్ వాటర్ సప్లయిచేయాలని కోరాం.

వసతి గృహాన్ని మార్చాలి

సౌజన్య ఏడో తరగతి



కనీస సౌకర్యలు లేని భవనంలో ఉంచారు. కరెంట్‌సౌకర్యం లేదు గదుల్లో ఫ్యాన్లు లేవు. ఎంతమాత్రం ఇక్కడ ఉండలేము. రాత్రి అయితే గదుల్లోకి పాములు, తేళ్లు వస్తున్నాయి. వాటితో భయం వేస్తుంది. గురుకులాన్ని ఇక్కడి నుంచి మార్చాలి.

కోతులు బెడదతో భయం వేస్తుంది

మాణిక్యమ్మ ఆరోతరగతి



పాఠశాలలో కిటికిలకు ఉన్న అద్దాలు ధ్వసమయ్యాయి. పగలు గదులలోకి కోతులు వస్తున్నాయి, దుస్తులు బయట ఆరవేస్తే వాటిని కోతులు ఎత్తుక పోయి చించుతున్నాయి. కరిచేందుకు మీదపడుతున్నాయి. చాల భయంగా ఉంది. అధికారులు వెంటనే గురుకుల పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించాలి.

కలుషిత నీటినే తాగమంటున్నారు

కావ్య, ఐదోతరగతి



కళాశాల మైదానంలో ఉన్న వ్యవసాయ బావిలో కలుషితమైనా నీటిని తాగమంటున్నారు. వాటితో అనారోగ్యం పాలుకావాల్సివస్తోంది. తాగలేమని చెప్పిన పట్టించుకున్నవారే కరువయ్యారు. 168 మందికి కేవలం మూడు మాత్రమే మరుగుదోడ్లు వుండటంతో చాల ఇబ్బందులు వెదురుకోవాల్సి వస్తుంది. రాత్రి సమయంఅయితే చాల భయంగా వుంటంది. గురుకుల పాఠశాలను వేరేగ్రామానికి తరలించాలి.

ఎస్సీ హాస్టల్‌ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట ఎస్సీ హాస్టల్‌ను జిల్లా షెడ్యూల్ కులాల సంస్థ అభివృద్ధి అధికారి అచ్యుతానందగుప్తా శుక్రవారం సందర్శించారు. హాస్టల్‌లో మొక్కలు నాటి విద్యార్థులతో మాట్లాడారు. రిజిస్ట్రర్లు పరిశీలించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాటిన మొక్కలను కాపాడుకోవాలని సూచించారు. మెనూపై విద్యార్థులను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.కృష్ణయ్య, సిబ్బంది పి.కృష్ణ, బహదూర్ పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణశుక్రవార పూజలు

వైరా: వైరాలోని శ్రీకోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మూడో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కుంకుమ పూజ, అష్టోత్తర శతనామావళి, షోడశాపచార పూజా విధానంతో వరలక్ష్మీవ్రతం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవాసవీ వనితా కిట్టి సభ్యులు ఆధ్వర్యంలో పూజా సామాగ్రి ఉచితంగా సమర్పించారు. రామాలయం చైర్మన్ మిట్టపల్లి శివనాగభూషణం, నిర్వాహకులు శ్రీరామనేని శ్రీనివాసరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొదుమూరి భాగ్యలక్ష్మీ, బొగ్గవరపు సునీత, మిట్టపల్లి మహాలక్ష్మీ, మంజుల తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఏన్కూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేకపూజలు జరిగాయి. ఏన్కూరులోని సాయిబాబా దేవాలయంలో సామూహిక వ్రతాలు, అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు.

కారేపల్లి: శ్రావణ శుక్రవారం పెద్దమ్మతల్లి ఆలయంలో భక్తులు ఘనంగా పూజాలు నిర్వహించారు. అమ్మవారితో పాటు ఆలయంలో శ్రీఆంజనేయాం, జంట నాగేంద్రస్వాములకు భక్తులు పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుంకుమపూజలో పాల్గొన్నారు.ఈసందర్భంగా భక్తులు సర్పంచ్ మండెపుడి రాణి పూజసామాగ్రిని అంద చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి ఈశ్వరశాస్త్రీ, గ్రామస్థులు మండెపుడి శ్రీనివాసరావు, గోడుగు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వైరా, ఏన్కూరులో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


కారేపల్లిలో ధ్వజస్తంభం వద్ద పూజలు

పెద్దమ్మతల్లి ఆలయానికి గేటు అందజేత

కారేపల్లి: కారేపల్లిలోని పెద్దమ్మతల్లి ఆలయానికి కారేపల్లికి చెందిన పిట్టల బాలరాజు ఇనుపగేటును అందజేశారు. గేటును శుక్రవారం ఆలయ ముఖద్వారం వద్ద అమర్చారు. ఈకార్యక్రమంలో ఆలయనిర్వహక కమిటి అధ్యక్షుడు మండెపుడి శ్రీనివాస్‌రావు, గ్రామస్థులు సంపత్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గొల్లెనపాడులో స్వచ్ఛభారత్ ర్యాలీ

వైరా: మండలంలోని గొల్లెనపాడులో శుక్రవారం నెహ్రూ యువకేంద్రం వైరా బ్లాక్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. గొల్లెనపాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ఈ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం వైరా బ్లాక్ వలంటీర్ బొల్లెద్దు నరేష్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయుడు హన్మంతరావు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మంత్రి తుమ్మలకు వైరా టీఆర్ఎస్ నాయకుల పరామర్శ

వైరా: ఆర్అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును శుక్రవారం వైరా మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టీఆర్ఎస్ నాయకులు శ్రీరామనేని విజయభాస్కర్, పగడవరపు వీరభద్రరావు, మొరంపూడి ప్రసాద్, పూర్ణ చంద్రరావు, కరిశ శ్రీను, పఠాన్ జాన్ మంత్రి తుమ్మలను పరామర్శించిన వారిలో ఉన్నారు.


తుమ్మలను పరామర్శిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

1. **200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?**
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ
2. **6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?**
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4
3. **కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?**
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4
4. **80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?**
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26
5. **ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?**
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18
6. **వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?**
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు
7. **పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?**
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు
8. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు
9. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462
10. **ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**



ఎ) 65 బి) 92 సి) 48 డి) 64
11. **ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?**
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9
12. **1976 మే 25 ఏ వారం అవుతుంది?**
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం
13. **కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు
14. **ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?**
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు
15. **కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?**
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile
16. **అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?**
ఎ) P బి) R సి) Q డి) J
17. **వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?**
ఎ) Z బి) Y సి) X డి) W
18. **సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యధాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?**
ఎ) U బి) R సి) T డి) S
19. **1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?**
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం
20. **ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం
21. **2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?**
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు
22. **ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?**
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు
23. **గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?**
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°
24. **విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం
25. **గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?**
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. **T కి B ఏమవుతారు?**
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు
27. **M కి K ఏమవుతారు?**
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు
28. **Z కి A ఏమవుతారు?**
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు
29. **X కి N ఏమవుతారు?**
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త
30. **B కి F ఏమవుతారు?**
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?**
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు
32. **H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?**
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు
33. **బుధవారం రోజున ఉన్న పరీక్ష?**
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు
34. **C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?**
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు
35. **మొదటి రోజు జరిగే పరీక్షలు?**
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B
36. **వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?**
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6
38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు JOBS

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఎబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్లు మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్లు మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ **'టైమ్'** క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేట్, నాన్ ఇన్విజిలేట్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేట్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పిరీయెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్:
http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్ధం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్ధం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్ధం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్పేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్ధం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఏయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification



ఉపాధ్యాయినులతో మాట్లాడుతున్న శాంతాసిన్హా



పాత కొత్తగూడెం పాఠశాల అంతస్తును పరిశీలిస్తున్న శాంతాసిన్హాతో ఎమ్మెల్యే జలగం తదితరులు

సర్కారు బడే ఉత్తమం

- అందులోనే నాణ్యమైన విద్య
- బాలకార్మిక వ్యవస్థ దేశప్రగతికి గొడ్డలిపెట్టు
- రామన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా
- కొత్తగూడెంలో పర్యటన

(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

సర్కారు పాఠశాలలే ఉత్తమమైనవని, అందులోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రామన్‌మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హా అభిప్రాయపడ్డారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆమె పర్యటించారు. పాత కొత్తగూడెంలోని ఆంగ్లమాధ్యమం పాఠశాలను ఆమె సందర్శించారు. పాఠశాల ఏర్పాటుకు కృషి చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావును అభినందించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లా డుతూ బాగా చదువుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి పాఠశాలలు మరిన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని సూచించారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, ఇది దేశప్రగతికి గొడ్డలిపెట్టని ఆందోళన వ్యక్తం చేశారు. బడిబయట పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు పాఠశాల ఏర్పాటు గురించి ఆమెకు వివరించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం సైన్స్, గ్రంథాలయం, ప్రాథమికఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జిల్లా విద్యాశాఖాధి కారి హయగ్రీవాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, కొత్తగూడెం మునిసిపల్ ఛైర్‌పర్సన్ పులి గీత పాల్గొన్నారు.

శాంతసిన్హాకు ఘనంగా స్వాగతం..

పాత కొత్తగూడెంలోని ఆంగ్లమాధ్యమం పాఠశాలను సందర్శించేందుకు వచ్చిన రామన్ మెగసెసే అవార్డు గ్రహీత శాంతాసిన్హాకు కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందచేసి స్వాగతించారు. విద్యార్థులు మేళతాళాలతో ఆమెను తోడ్కొని పాఠశాలకు తీసుకొచ్చారు. శాంతసిన్హా పాఠశాలకు సంబంధించిన విద్యాబోధన తరగతి గదులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



బోటు షికార్ చేస్తున్న శాంతాసిన్హా

కిన్నెరసాని సందర్శన

పాల్వంచ రూరల్: ప్రకృతి రమణీయతతో కిన్నెరసాని ఓలలాడుతోందని అంతర్జాతీయస్థాయిలో ఖ్యాతి పొందాలని రామన్ మెగాసెసే అవార్డు గ్రహీత శాంతసిన్హా అన్నారు. శుక్రవారం కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. తొలుత ఆమె స్పీడ్ బోటులో కిన్నెరసాని జలాశయంలో కలియతిరిగారు. అనంతరం ఎమ్మెల్యే జలగం వెంకటరావుతో పర్యాటక అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. జింకల పార్కుల, మ్యూజియం, నెమళ్ల పార్కులను చూశారు. పర్యాటకులకు వన్య ప్రాణుల విశేషాలను తెలియచేసేందుకు ఏర్పాటు చేసిన విగ్రహాలను చూసి సంతోషించారు. పర్యాటక కేంద్రాన్ని మరింత అభివృద్ధి పర్చాలని తెలిపారు.

వైరా రిజర్వాయర్ నీటిమట్టం 14.6 అడుగులు



వైరా: వైరా రిజర్వాయర్ నీటిమట్టం శుక్రవారం సాయంత్రానికి 14.6 అడుగులకు చేరింది. బుధవారం ఉదయానికి 13అడుగులుగా ఉన్న నీటిమట్టం ఆ రోజు గురువారం కొణిజర్ల, ఏన్కూరు పరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో 14.6 అడుగులకు చేరింది. రిజర్వాయర్ నీటిమట్టం 18.6అడుగులుగా ఉంది. ఇంకా నాలుగు అడుగుల నీరు చేరితే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది.

ఆధార్ సవరణ కేంద్రం ప్రారంభం



ఆధార్ సవరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ వినయ్‌కృష్ణారెడ్డి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఆధార్ సవరణ కేంద్రాన్ని శుక్రవారం ఇన్‌చార్జ్ కలెక్టర్, జేసీ టి.వినయ్‌కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆధార్ కార్డులో తప్పొప్పులు, చిరునామా మార్పులు, పుట్టిన తేదీ మార్పు ఇలాంటి సవరణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి ఈ కేంద్రాన్ని తీసుకొచ్చినట్లు ఇన్‌చార్జ్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. దీంతోపాటు ఖమ్మంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో పాస్‌పోర్టు కేంద్రాన్ని త్వరలో ప్రారంభించనున్న నేపథ్యంలో అన్నింటికి అనుసంధానంగా ఉన్న ఆధార్ కార్డుల్లో చిన్నచిన్న సవరణల కోసం ప్రభుత్వం ఆధార్ సవరణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా తపాలాశాఖ సూపరింటెండెంట్ ఐనయ్య మాట్లాడుతూ తపాలా శాఖ ప్రజలకు అనేక సేవలను అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. భవిష్యత్తులో తపాలా కేంద్రాల్లో ప్రజలకు కావాల్సిన అన్నిసేవలను అందించే లక్ష్యంతో తపాలాశాఖను పటిష్ఠ పరుస్తోందన్నారు. ప్రజలు గతంలో మాదిరిగా తపాలా కార్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టుమాస్టర్ కందుల వెంకటనారాయణ, ఉప తపాలాధికారులు ఎన్నార్సీరావు, శివరామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

నేటినుంచి ద్వితీయ శ్రీమద్భాగవత సప్తాహం

భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహణ

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం నుంచి 19వరకు చిత్రకూట మండపంలో ద్వితీయ శ్రీ మద్భాగవత సప్తాహం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రతీరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 6గంటల నుంచి 7.30వరకు ఆరాధన, సేవాకాలం, మంగళాశాసనం, 7.30నుంచి 9వరకు వేద విన్నపాలు, సప్తాహ పారాయణం, గోపూజ, 9నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు శ్రీమద్భాగవత సంపూర్ణ హవనం, శ్రీమద్భాగవత పారాయణం నిర్వహించనున్నారు. అలాగే మధ్యాహ్నం 1గంట నుంచి 1.30 వరకు నిత్య పూర్ణాహుతి, మంగళాశాసనం, తీర్థ ప్రసాద వినియోగం, సాయంత్రం 5గంటల నుంచి 8 గంటల వరకు శ్రీమద్భాగవతం సప్తాహ ప్రవచనం చేయనున్నారు. అలాగే రాత్రి 8గంటలనుంచి 8.30 వరకు మంగళాశాసనం తీర్థప్రసాద వినియోగం చేయనున్నారు.

సేవల్లో ప్రథమం



బాలింతలకు పాలు, గుడ్డు అందిస్తున్న కార్యకర్త సత్యావతి

● చిన్నారులకు వినూత్న బోధన
● గర్భిణులకు సమతుల ఆహారం
● ఆదర్శంగా అనంతారం అంగన్‌వాడీ కేంద్రం

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: చిన్నారులకు వినూత్న బోధన. తల్లులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించటం. కేంద్రాన్ని 'పచ్చ'గా ఉంచడం. ఇలా అన్ని అంశాల్లో ఆదర్శంగా నిలుస్తోంది భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలోని అనంతారం అంగన్‌వాడీ కేంద్రం. ఇక్కడి కార్యకర్తల పనితీరు చూసి సాక్షాత్తూ ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అబ్బురపడ్డారు. అందరూ ఇలా పని చేయాలని సూచించారు.

30 ఏళ్ల క్రితం ఏర్పాటు

మండలంలోని అనంతారంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని దాదాపు ముప్పై ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించటం, రకరకాల కార్యక్రమాలను చేపడున్నారు. అనంతారంలో మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రధాన కేంద్రంలో 17మంది బాలింతలు, గర్భిణులు, 18మంది చిన్నారులు ఉన్నారు. మినీ కేంద్రంలో ఆరుగురు బాలింతలు, గర్భిణులు, 14మంది చిన్నారులు ఉన్నారు. గతేడాది మినీ కేంద్రాలను కొన్నింటిని ప్రధాన కేంద్రాల్లో కలిపారు. ఇక్కడ కూడా మినీ కేంద్రాన్ని ప్రధాన కేంద్రంలో విలీనం చేశారు. కొంతకాలంగా రెండు కేంద్రాలు ఒకేచోట పనిచేస్తున్నాయి. ప్రధాన కేంద్రానికి కార్యకర్త మట్టా సత్యవతి. మినీ కేంద్రానికి అదే గ్రామానికి చెందిన ఆజ్మీర కల్పన కార్యకర్తలుగా విధులు నిర్వహిస్తున్నారు. సత్యవతి 27ఏళ్లుగా, కల్పన 2012 నవంబర్ నుంచి అంగన్‌వాడీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

మంత్రి ప్రశంసలు....

సాధారణంగా ఆశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎక్కడ పర్యటనకు వెళ్లినా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును అడిగి తెలుసుకుంటారు. దాదాపు 90శాతం కేంద్రాలపై ఏదో ఒక అంశంపై గ్రామస్థులు ఫిర్యాదు చేయటమో, తాను ప్రశ్నిస్తున్న సమయంలో కార్యకర్తల పనితీరు ఆశాజనకంగా లేక మందలించటం జరుగుతుంది. కాని కొద్దిరోజుల క్రితం అనంతారం పర్యటనకు వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అంగన్‌వాడీ కేంద్ర పనితీరును పరిశీలించి ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. గ్రామస్థులు సైతం కేంద్ర నిర్వహణ బాగుందని చెప్పడంతో కార్యకర్తలు సత్యావతి, కల్పనను శభాష్ అని అభినందించారు.

ఆరోగ్యలక్ష్మి అమల్లో భేష్..

ఐసీడీఎస్.. దీని ద్వారా అమలయ్యే కార్యక్రమాల చాలాచోట్ల ప్రజలకు కలిగే ప్రయోజనం అంతంతే. ప్రధానంగా పథకాల అమలుకు లెక్కలకు పొంతనే ఉండదనేది ఎక్కువమంది నుంచి వచ్చే అభిప్రాయం. ఎక్కువగా కాకిలెక్కలే ఉంటాయనే ఆరోపణలున్నాయి. ఇక్కడ మాత్రం కార్యకర్తలు సేవల్లో పోటీపడుతూ పేదలకు ఆరోగ్యలక్ష్మిని పూర్తిస్థాయిలో అందిస్తున్నారు. కేంద్రా ల్లో అమలవుతున్న ఈపథకం ద్వారా రోజూ కోడిగుడ్డు, పాలతో పాటు ఆహారాన్ని వండి కేంద్రంలోనే పెడతారు. కూరగాయలతో భోజనం పెడతారు. చిన్నారులకు ఆహారాన్ని అందించి మధ్యాహ్నం సమయంలో కురుకురేలు పెడతారు. ఎక్కువ కేంద్రా ల్లో ఈపథకం అమలు అంతంతమాత్రంగానే అమలవుతోంది. కానీ ఇక్కడ కార్యకర్తలు స్థానికంగానే పాలను కొనుగోలు చేసి, ఆహారాన్ని వండి నిత్యం తల్లులకు అందిస్తున్నారు.

వినూత్న బోధన...

ఇక్కడ చిన్నారులకు వినూత్న రీతిలో బోధన ఉంటుంది. కేంద్రాలకు వచ్చే పిల్లలకు పద్యాలు, పాటలు, కథల రూపంలో బోధిస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్నారులకు వివిధ అంశాలపై బోధన చేస్తారు. దీంతో పాటు కేంద్రాలకు వచ్చే గర్భిణుల ఆరోగ్యంపైనా దృష్టిపెడతారు. గర్భవతులు ఏనెలలో ఎటువంటి ఆ హారం తీసుకోవాలి, ఆరోగ్యపరంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బాలింతలు ఎటువంటి నియమాలు పాటించాలనేది ప్రధానంగా వివరిస్తారు. ఇవన్నీ విధుల్లో భాగమైనా అవగాహన కల్పించటంలో అందరికంటే ముందుంటారు కార్యకర్తలు కల్పన, సత్యవతి.



చిన్నారులకు వినూత్న రీతిలో బోధన చేస్తున్న కార్యకర్త ఆజ్మీర కల్పన

ఎలా చేస్తున్నామనేదే ముఖ్యం: సత్యవతి, కల్పన..

సేవ ఎలా చేస్తున్నామనేదే ప్రధానం. చేసే సేవల్లో తృప్తి కలిగితే దానికి మించింది మరొకటి ఉండదు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థులకు అందేలా చూస్తున్నాం. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఉంది. అందరం సమష్టిగా పని చేస్తున్నాం.

యువత ఇదేం నడత?

"యువతరం శిరమెత్తితే..
నవతరం గళమెత్తితే..
లోకమే మారిపోదా..
చీకటి తొలగిపోదా.."

యువతలోని శక్తి సామర్థ్యాలను వెలుగెత్తి చాటుతూ.. వారికి కార్యదీక్షను గుర్తు చేస్తూ.. సమాజం వారిపై పెట్టుకున్న ఆకాంక్షలను అక్షరీకరించారో ప్రజాకవి. నిజమే.. యువత తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏదీ లేదు. నేటికీ వ్యవస్థ మార్పు కోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహభాగంగా సాగుతోంది. ఉపాధి, విముక్తి మార్గాల్లో యువతరం తీవ్రస్థాయిలో ఉద్యమిస్తున్న పరిణామాలు గమనించిన ఐక్యరాజ్య సమితి 2017 ఆగస్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని 'యూత్ బిల్డింగ్ పీస్ 'గా జరుపుకోవాలని పిలుపునిచ్చింది.

- ఇల్లెందు/ ఖమ్మం స్పోర్ట్స్

● భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ● పెడధోరణులతో భవిష్యత్ అంధకారమే

నేడు అంతర్జాతీయ యువజన దినోత్సవం

యువతతో నిండిన భారతావని..

39 సంవత్సరాల ప్రాయంలోనే దేశ అభ్యున్నతి, ఆధ్మాత్మికతకు తన యవ్వనాన్ని ధారపోసిన స్వామివివేకానంద మొదలు.. నేటి వరకు భారతావని యువసంపదతో తులతూగుతోంది. 1893లో చికాగో సర్వమత సభలో స్వామివివేకానంద చేసిన ప్రసంగాలు నాలుగున్నర ఏళ్ళ పాటు అమెరికా, ఇంగ్లాండ్ దేశాల్లో చేసిన ఉపన్యాసాలు మన దేశం పట్ల పాశ్చాత్యులకున్న భావనలను మార్చేశాయి. మత సామరస్యానికి, గొప్ప సంస్కృతికి భారత్ నిలయమని చాటి చెప్పిన వివేకానందుడి లాంటి యువకులను అందించిన దేశంలో.. నేడు యువత తన శక్తి యుక్తులను నిర్వీర్యం చేసుకుంటూ ముందుకు సాగుతుండడం అత్యంత విచారకరం.



యువ చైతన్యమే సమాజానికి రక్ష..

దురలవాట్లు, పెడధోరణలకు అలవాటుపడిన యువకులను చైతన్యపరచవలసిన బాధ్యత సమాజంలోని అన్నివర్గాలపైనా ఉంది. స్వచ్ఛంద సంస్థలు మొదులుకొని తల్లిదండ్రుల వరకు యువత నడవడికపై దృష్టిసారించాలి. డ్రగ్స్, మత్తుమందు, మద్యం, గంజాయిలాంటి మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ యువతను చైతన్యపరచాల్సి ఉంది. స్వాతంత్ర్య ఉద్యమాలకాలం నుంచి అనేక విముక్తి పోరాటాలకు, విప్లవోద్యమాలకు స్ఫూర్తిగా నిలిచి, నిన్నటి తెలంగాణ రాష్ట్ర సాధన పోరులోనూ యువత అగ్రగామి పాత్ర పోషించింది. ఇదీ యువతరం శక్తి. అలాంటి యువతను నిరాశ నిస్పృహలకు గురికాకుండా, దురలవాట్లకు లోనుకాకుండా కాపాడుకోవడం ద్వారా భావి సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నది ఐక్యరాజ్యసమితి భావన.

యుక్తిని వీడి మత్తులోకి..

తల్లిదండ్రులు రేయింబవళ్లు చెమటోడ్చి సంపాదించిన సొమ్ముతో ఉన్నత చదువులు చదివిన యుతరంలో 20శాతం మాత్రమే తమ లక్ష్యాల సాధనలో పయనిస్తున్నారని 40శాతం యువకులు తమ సామర్థ్యాలను మెరుగుపరుచుకోలేక సమాజాన్ని నిందిస్తూ అచేతనంగా ఉంటున్నారని ఒక సర్వేలో తేలింది. మరో 40శాతం యువత మద్యం, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాలకు లోనై, అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారని ఆ సర్వేలో పేర్కొంది. ప్రత్యేకించి గత ఏడాది కాలంలో అసాంఘిక కార్యకలాపాల్లో యువకుల ప్రమేయం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. పట్టుపని 16ఏళ్ల వయస్సు దాటని నూనూగు మీసాల యువకులు మద్యం మత్తులో కూరుకుపోతున్నారు. మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న యువకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పల్లెలు మొదలుకొని పట్టణాల వరకు డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో పోలీసులకు పట్టుపడుతున్నవారిలో అత్యధికులు యువకులే ఉంటున్న తీరు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.



20రోజులు.. లక్ష రూపాయలు..!

కృషి

● కూరగాయలతో లాభాల పంట పండిస్తున్న పందిళ్లపల్లి రైతు ● తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడి



బీర కాయలు కోస్తున్న దృశ్యం

చింతకాని: వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటాయి.. ఉన్న నీటితోనే సంప్రదాయ పంటలు సాగు చేస్తే నష్టాలే దిగుబడి అయ్యాయి.. ఈ నేపథ్యంలో సంప్రదాయ పంటలపై విసుగు చెందిన ఓ రైతు కూరగాయల వైపు మళ్లాడు. అంతే.. ఇక వెనుతిరిగి చూడలేదు. ఆదాయం ఎంతలా వచ్చి పడుతోందంటే.. కేవలం 20 రోజుల్లోనే లక్ష రూపాయలు చేతిలో వచ్చి పడుతున్నాయి...!

ఎంతో మందికి ఆదర్శం..

చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామానికి చెందిన బండ్ల రామయ్య అనే రైతు తన నివాసం పక్కన ఉన్న ఎకరం 20 కుంట ల పొలంలో కాకర, బీర రకాలు సాగు చేసి 20 రోజులోనే అన్ని ఖర్చులూ పోను లక్షరూపాయల నికర లాభం సాధించారు. ఎకరం పొలంలో కాకర కాయలు రెండు రకాలు సాగు చేశారు. మరో 20 కుంటలపొలంలో బీరసాగు చేశారు. కూలీలతో పని లేకుండా కుటుంబ సభ్యులు కూరగాయాలను కోసి ఖమ్మంలోని మార్కెట్, రైతు బజారులకు సరఫరా చేస్తున్నారు. ఎకరంలో దిగుబడి 100 క్వింటాలు, బీర 50క్వింటాల వరకు దిగుబడి వస్తుందని, వీటితో లక్షల రూపాయలు ఆదాయం వస్తోందని రామయ్య చెబుతున్నారు.

శాశ్వత పందిరి...

కూరగాయల సాగులో పందిరి విధానంతో అధిక లాభాలు సాధించవచ్చంటున్నారు రైతు రామయ్య. రెండేళ్ల క్రితం శాశ్వత పందిరి నిర్మించేందుకు రైతు ఎకరంన్నరకు రూ.5లక్షలు ఖర్చు పెట్టారు. దీనిలో ఉద్యానవన శాఖ నుంచి రూ. రెండు లక్షలు వరకు సబ్సిడీ వచ్చిందని రామయ్య తెలిపారు. సీజన్లకు తగ్గట్టుగా కూరగాయాలు సాగు చేసి, మంచి లభాలు ఆర్జిస్తున్నట్లు చెబుతున్నారు.

డ్రిప్‌తో సాగు నీరు...


ఇంటిలో వాడుకోవడానికి వేసుకున్న బోరుతోనే కూరగాయాల పంటలకు డ్రిప్ విధానంతోనే సాగు నీరు అందిస్తున్నామని, ప్రత్యేకంగా బోరు అవసరం లేకుండ ఇంటిలో ఉన్న బోరుకు డ్రిప్‌ను ఏర్పాటు చేసి సాగు నీరు అందిస్తున్నామని రైతు తెలిపారు.



కాకర కాయలు కాసిన దృశ్యం



రామయ్య సాగు చేసిన కూరగాయల తోట



విరగ కాసిన దృశ్యం

కష్టానికి తగిన ఫలితం దక్కింది..

బండ్ల రామయ్య, రైతు పందిళ్లపల్లి



కూరగాయాల పంటలు సాగు చేయటం వల్ల శ్రమకు తగ్గ ఫలితం దొరుకుతోంది. ప్రస్తుతంగా పంట చేతికి రావడం మొదలై 20 రోజులు అయింది. అన్ని ఖర్చులూ పోను లక్ష రూపాయలు ఆదాయం లభించింది. కరువు పరిస్థితుల్లోనూఉపాధి కల్పించి అధిక లాభాలు సాధిస్తున్నాను.



రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

● వరి నారుమడిలో యాజమాన్యం ఇలా..

ఖమ్మం వ్యవసాయం: వరినారుమళ్లలో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని, దీంతో వరి రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ జేడీఏ విజయ నిర్మల తెలిపారు. వరినారుమడిలో రైతులకు సూచనలు, సస్యరక్షణ చర్యలను వివరించారు.

వరినారుమడిలో సస్యరక్షణ చర్యలు

ఆకుముడత పురుగునివారణకు నారుకొనలను తుంచి వేయాలి. దోమ, సుడితెగులు నివారణకు రెండు మి.మీ. లకు 20 సెంటీ మీటర్లబాటలు తీయాలి. నీటి యాజమాన్యం తప్పక పాటించాలి. పొలంగట్లపై ఉండే గడ్డి/కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసి శుభ్రంచేయాలి. నత్రజని ఎరువును సిఫారసు మించి వేయరాదు. తప్పనిసరి పరిస్థితులలో క్రిమి సంహారక , శిలీంద్ర నాశనిని పిచికారి చేసే సమయంలో పిచికారి ముందు పొలంలో నీటిమట్టాన్ని బాగా తగ్గించాలి. పైరుబాగాతడిసెలా ముందు ద్రావణాన్ని పిచికారిచేయాలి. విచక్షణారహితంగా శిలీంద్రనాశక క్రిమి సంహారక మందులను కలిపి పిచికారి చేయాలి. పత్తి మొక్కలకు మొక్కలలో ఎండుతెగులు, వేరు కుళ్లుతెగులును నివారణ మూడు గ్రాములు మాకోజెజ్ ఒక గ్రాము విరిడితోవిత్తనశుద్ధి ద్వారా అరికట్టవచ్చు. పదిలీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ నేరుగా వేరుకు ఒక అడుగు దూరంలో డ్రెచింగ్ పద్ధతిలో వాడాలి. ఇలా వారం వ్యవధిలో రెండుసార్లు చేయాలి. పంట మధ్యకాలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు 2% పొటాషియం నైట్రేట్ /2శాతంయూరియా ఒక శాతం పూర్తిగా నీటిలోకరిగే వందవాతం ఎరువులైన 19-19-19 , 20-20-20 , 21-21-21 వంటివి పిచికారి చేయాలి. వర్షాధార పరిస్థితుల్లో రసం పీల్చుపురరుగు ఉధృతి అధికం అవడం సహజం. కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి. ఈపద్ధతిలో మోనో క్రోటోపాస్ 1:4నిష్పత్తిలో నీటిలో కలిపి బ్రష్ అధికంగా మొక్కల అడుగుభా గాన పూతపూయాలి. 1:4నిష్పత్తి ఒక వంతు మందుకు నాలుగు వంతుల నీరు కలపాలి.

వీవీపాలెం పాఠశాలను సందర్శించిన డీఈవో

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో విజయలక్ష్మీబాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలనపై ఆరా తీశారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆమె వెంట హెచ్‌ఎం శ్రీదేవి, రజిత తదితరులు ఉన్నారు.

సినిమాలు

● ఆదిత్య	నేనే రాజు నేనే మంత్రి
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	లై
● నర్తకి	లై
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	గౌతమ్‌నందా
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

- **ఉదయం** : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్ఈఎల్)
- **మధ్యాహ్నం** : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
- **సాయంత్రం** : 4.30, 6.00
- **రాత్రి** : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

- **ఉదయం** 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
- **విచారణ** : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

నేరెళ్ల వ్యాఖ్యలపట్ల కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

ఎస్‌ఐని సస్పెండ్ చేస్తే చాలదు: తమ్మినేని వీరభద్రం

అర్బన్: నేరెళ్ల ఘటనపై మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణ చెప్పాలని సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరెళ్ల ఘటనకు సంబంధించి ఆలస్యంగా మేల్కొన్న ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగిందన్నారు. ఇందులో భాగంగా అక్కడి ఎస్‌ఐని సస్పెండ్ చేశారన్నారు. అయితే, ఇంతటితో ఈ సమస్యను ముగించటానికి వీల్లేదన్నారు. నేరెళ్ల బాధితులకు తాము అండగా నిలిచామన్న అక్కసుతో ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పాలన్నారు. తమను టూరిస్టులుగా పేర్కొన్న కేటీఆరే నేరెళ్లకు ఆలస్యంగా వెళ్లారని గుర్తుచేశారు. ఎస్‌ఐ సస్పెన్షన్‌తో సరిపుచ్చకుండా ఇసుక మాఫియాను పూర్తిగా అరికట్టే చర్యలు చేపట్టాలన్నారు. నేరెళ్ల ఘటనలో పోలీసుల తప్పేమీలేదన్నట్లు మంత్రి కేటీఆర్ సమర్థిస్తూ మాట్లాడగా.. ప్రభుత్వం ఇప్పుడు అక్కడి ఎస్‌ఐపై సస్పెన్షన్ వేటువేసింద న్నారు. నేరెళ్లబాధితుల గోడును తామువెలికి తీయటంతోనే ప్రభుత్వంలో కదలికవచ్చిం దన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

అంతర్జాతీయ సదస్సుకు రాజారావుకు ఆహ్వానం



రాజారావు

సాంస్కృతికం: 'దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి' అనే అంశంపై బెంగళూరులో ఈనెల 13న జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావాలని తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజరావుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్‌సైన్స్ అండ్ పీస్ అమెరికా నుంచి ఆహ్వానం అందింది. కళలు, కళాకారుల, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచశాంతికి ఏవిధంగా దోహదపడతాయో అనే అంశాలపై ఈ సదస్సులో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.

'అందరికీ అందుబాటులో న్యాయం'

లీగల్: న్యాయసేవా సంస్థ, ప్యానెల్ న్యాయవాదులు అందరికీ అందుబాటులో న్యాయం అనే నినాదాన్ని విజయవంతం చేయాలని న్యాయసేవా సంస్థన్యాయమూర్తి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం న్యాయమూర్తి ప్యానెల్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. న్యాయచైతన్య సదస్సులు పెంచినట్టయితే న్యాయసేవల సమాచారం అందరికీ అందుతుందన్నారు. న్యాయ చైతన్య సదస్సు నిర్వహించేలా ప్యానెల్ న్యాయవాదులు కృషి చేయాలని సూచించారు. ఎంతప్రచారం జరిగితే అంత ఎక్కువగా న్యాయ సహాయం అందుతుందన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు న్యాయసహాయ కేంద్రాల్లో కనీస వసతులు లేవని ఫిర్యాదు చేశారు. స్పందించిన న్యాయమూర్తి ఈవిషయంలో కలెక్టర్ ఆదేశాలున్నాయని, పట్టించుకోని క్షేత్రస్థాయి అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు.

కమాన్‌బజార్ వేంకటేశ్వరాలయంలో విశేష హోమం





పూజల్లో పాల్గొన్న భక్తులు, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సాంస్కృతికం: నగరంలోని కమాన్‌బజార్ వేంకటేశ్వరస్వామి ఆలయ పుష్కరోత్సవ సహిత సహస్ర కలశాభిషేక మహోత్సవం సందర్భంగా శుక్రవారం విశేష హోమం నిర్వహించారు. సహస్ర కలశ అసాధన, మూలమంత్ర మూర్తి మంత్ర జపములు పారాయణం చేశారు. సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం సహస్ర కలశ అవాహన, అర్చన నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఈవో జగన్మోహన్‌రావు, ఛైర్మన్ తిరుమలరావు పర్యవేక్షించారు. పూజాది కార్యక్రమాలను యాదగిరిగుట్ట పండిత బృందం, అర్చకులు నిర్వహించారు.

సారథీనగర్ ఆర్‌యూబీని పరిశీలించిన మేయర్



ఆర్‌యూబీపై మాట్లాడుతున్న మేయర్

కార్పొరేషన్: నగరంలోని 36వ డివిజన్ సారథీనగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని మేయర్ డాక్టర్ జి.పాపాలాల్ శుక్రవారం సందర్శించారు. సుమారు రూ.మూడు కోట్లతో ఆర్వోబీ నిర్మించినా ప్రజలకు ఉపయోగంలేకుండాపోయిందని కార్పొరేటర్ల నాగండ్ల దీపక్‌చౌదరి, యర్రం బాలగంగాధర్‌తిలక్‌లు మేయర్ డాక్టర్ పాపాలాల్, అర్బన్ తహసీల్దార్ శ్రీలత దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తొలుత మేయర్ చాంబర్‌లో వారు సమావేశమై చర్చించారు., అనంతరం మేయర్ కార్పొరేటర్లు నాగండ్ల దీపక్‌చౌదరి, బాలగంగాధర్‌తిలక్, స్థానికులతో కలిసి ఆర్వోబీని సందర్శించారు. కాగా దేవాదాయశాఖ సంబంధించిన భూవివాదం ఉండడంతో దీనిని పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీలతను కోరారు. ఆర్వోబీని ఉపయోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాంచందర్, ఏఈ రంగారావు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్‌పై చర్యకు ఆదేశం

46, 48 డివిజన్లలో డ్రెయినేజీ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండడంతో ఆ కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలని మేయర్ పాపాలాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆయా డివిజన్లలో పర్యటించారు. డ్రెయిన్ నిర్మాణం పూర్తికాకపోవడం వల్లే మురుగునీరు రహదారులపైకి వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ రామన్, కార్పొరేటర్లు తోట రామారావు, కనకం లక్ష్మి పాల్గొన్నారు.

రామాలయంలో షెడ్ ప్రారంభం

సాంస్కృతికం: లయన్స్ క్లబ్ ఆఫ్ ప్లాటి నం ఆధ్వర్యంలో నగరంలోని ఖానాపురం రా మాలయంలో నిర్మించిన షెడ్‌ను శుక్రవారం లయన్స్‌క్లబ్ గవర్నర్ కాపా మురళీ ప్రారంభించారు. షెడ్ నిర్మాణానికి చల్లా వెంకటేశ్వర్లు, పార్వతి దంపతులు రూ.2 లక్షల 50వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్లాటినం అధ్యక్షురాలు తన్నీరు శోభారాణి, కార్యదర్శి కొలనుపాక రమాదేవి, సభ్యులు పాల్గొన్నారు.



షెడ్ ప్రారంభిస్తున్న దృశ్యం

కానిస్టేబుల్ అంత్యక్రియలకు సహాయం

క్రైం: అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ అంత్యక్రియల కోసం అతని కుటుంబ సభ్యులకు పోలీస్ అసోసియేషన్ నేతలు ఆర్థిక సహాయం అందజేశారు. 1995 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ రేగుల నర్సయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఆదేశం మేరకు రేగుల నర్సయ్య మృతదేహాన్ని పోలీస్ అసోసియేషన్ నేతలు సందర్శించి నివాళులర్పించారు.

ఫోన్‌లో మహిళను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

క్రైం: ఫోన్‌లో మహిళను వేధిస్తున్న వ్యక్తిపై టుటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదైంది. చెరుకుల సెల్వరాజ్ అనే వ్యక్తి నగరంలోని గట్టయ్య సెంటర్‌కు చెందిన ఒక మహిళకు ఫోన్ చేసి అసభ్య పదజాలంతో వేధిస్తుండడంతో ఆమె షీటీంను ఆశ్రయించింది. షీటీం సిబ్బంది నిఘావేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు. షీటీం ఇన్‌చార్జ్ అంజలి అతనికి కౌన్సెలింగ్ నిర్వహించి టుటౌన్ పోలీసులకు అప్పగించారు. వారు కేసునమోదు చేశారు.

ఆలయాల్లో శ్రావణ పూజలు

కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు ● కిక్కిరిసిన ఆలయాలు


అంకమ్మతల్లి అమ్మవారు..


అంకమ్మతల్లి ఆలయంలో భక్తుల పూజలు


దాసాంజనేయస్వామి ఆలయంలో...

సాంస్కృతికం: శ్రావణమాసం మూడో శుక్రవారం సందర్భంగా నగరంలోని ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. మహిళలతో ప్రత్యేకంగా సామూహికంగా కుంకుమ పూజల్ని చేయించారు. శ్రీ స్తంభాద్రి లక్ష్మీనర్సింహస్వామి గుట్ట ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు నరహరి నర్సింహాచార్యులు, రామ కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు పూజల్ని నిర్వహించారు. ఆలయ ఈవో జగన్మోహన్‌రావు పర్యవేక్షించారు. ఎన్నెస్పీ రోడ్డు మాతా కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఏపూరి దేవమణి, నాగయ్య పర్యవేక్షించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి దేవత అనిల్‌కుమార్ పర్యవేక్షించారు. వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజల్ని జరిపారు. చెర్వుబజార్ దాసాంజనేయస్వామి ఆలయం, అంకమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. ట్రంక్‌రోడ్డులోని గుంటు మల్లేశ్వర స్వామి ఆలయంలో మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు. ఆలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ చైర్మన్ ఆకుల సతీష్, ధర్మకర్తలు ఆత్మకూరి వెంకట రామారావు, సదాశివరావు, సభ్యులు పర్యవేక్షించారు.

గాంధీచౌక్ బాబా ఆలయంలో...

నగరంలోని గాంధీచౌక్‌లో గల వరప్రదాత షిర్డీసాయిబాబా ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు. సుమారు 300 మంది మహిళలు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు, సభ్యులు పర్యవేక్షించారు.


గుంటుమల్లన్న ఆలయంలో కుంకుమపూజలు



గాంధీచౌక్‌లోని ఆలయంలో విశేష అలంకారంలో బాబా, కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

రూ.1.30లక్షల గుట్కాల స్వాధీనం


స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు

క్రైం: టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. నగరంలో శుక్రవారం రూ. 1.30 లక్షల విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. మామిళ్లగూడెం ప్రాంతంలో గుట్కాలను నిల్వ ఉంచిన స్థావరంపై టాస్క్‌ఫోర్స్ సీఐలు సదానిరంజన్, ఆంజనేయులు దాడి చేశారు. ఈ సందర్భంగా గుట్కా, అంబర్ ప్యాకెట్లతో పాటు ఒక ఆటోను, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

90 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

నగరంలోని గట్టయ్య సెంటర్‌లోని కూరగాయల దుకాణంలో గుట్కాలు విక్రయిస్తుండగా టుటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంకట శ్రీనివాస్ అనే వ్యక్తి గుట్కాలను విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు దాడిచేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రమాద కారకులపై కేసుల నమోదు

క్రైం: రెండు వాహన ప్రమాద ఘటనలకు సంబంధించి కారకులపై బాధితులు శుక్రవారం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసునమోదు చేశారు. ఈ నెల ఏడో తేదీన అగ్రహారం గేటు వద్ద పని చేస్తుండగా వేగంగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టటంతో తన తండ్రి చింతమళ్ల వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డాడని అతని కుమారుడు బాబూరావు శుక్రవారం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మరో ఘటనకు సంబంధించి ఇండస్ట్రియల్ ప్రాంతానికి చెందిన దాసరి నర్సయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. హనుమంతరావు అనే వ్యక్తి ఈ నెల మూడో తేదీన కారును అతి వేగంగా నడపి తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టటంతో తీవ్రంగా గాయపడ్డానని ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.

'అభివృద్ధిపై దృష్టి సారించాలి'

అర్బన్: కార్పొరేషన్ పాలకవర్గం రాజకీయ విభేదాలను పక్కనపెట్టి నగర అభివృద్ధికి పూనుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పార్టీ నగర నేతలతో కలిసి టూటౌన్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణ మెరుగు పరిచి సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానాలి సాంబశివరెడ్డి, రహమన్, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

మధుపై కేసు ఎత్తివేయాలని నేడు సదస్సు

అర్బన్: పోలీసులు ఇటీవల అరెస్టు చేసిన ఎన్డీ దళనేత మధుపై పెట్టిన కేసు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న నగరంలోని రామనర్సయ్య విజ్ఞానకేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) జిల్లాకార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సదస్సులో విప్లవ సానుభూతిపరులు, పార్టీశ్రేణులు పాల్గొనాలని కోరారు.

'కుక్కల బెడద నిర్మూలించాలి'

అర్బన్: నగరంలో వీధి కుక్కల బెడద నివారించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి శిరోమణి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నగరంలోని 34, 22 డివిజన్లలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

కామేపల్లి ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా శ్రీనివాస్

కామేపల్లి: మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా కారేపల్లి తహసీల్దార్ శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు. కామేపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న రమణి నేటి నుంచి వ్యక్తిగత పనులపై 50రోజులు సెలవులు పెట్టారు. దీంతో కారేపల్లి తహసీల్దార్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. కాగా కామేపల్లి డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహరావుకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటారని స్థానికులు కోరుతున్నారు.

15 నుంచి 'ఈ-నామ్' అమలు

త్వరలో అందరికీ గుర్తింపు కార్డులు: ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కృష్ణ

స్పోర్ట్స్: నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఈ నెల 15 నుంచి ఈ - నామ్‌ను అమలు చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 44 మార్కెట్లలో ఒకేసారి ఈ-నామ్ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. రైతుల పంట ఉత్పత్తులు మార్కెట్‌లో వచ్చిన దగ్గరి నుంచి బస్తాల తూకం వేసే వారి వరకు మొత్తం వ్యవస్థను బ్లూటూత్ ద్వారా అనుసంధానించి నిక్కచ్చిగా తూకం జరిగేలా మిషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. దడవాయిలకు వరంగల్ మార్కెట్‌లో శిక్షణ ఇప్పించామని, అక్కడి తరహాలోనే పనిని నిర్వహిస్తారని తెలిపారు. రైతులకు కనీసం 50గ్రాముల తూకం కూడా లెక్కలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కెట్ పరిసరాల్లో గతంలో మార్క్‌ఫెడ్ కు ఇచ్చిన షెడ్లను డిస్పోజల్‌చేసి చదును చేయడానికి త్వరలో టెండర్లు పిలుస్తామని, కాటన్‌యార్డ్ పూర్తిగా సీసీఐకి కేటాయిస్తామని తెలిపారు.

త్వరలో గుర్తింపు కార్డులు :

మార్కెట్‌లోని కొనుగోలుదారులకు, కమీషన్ ఏజెంట్లకు వారివద్ద పనిచేసే గుమస్తాలకు, హమాలీలకు, స్వీపర్లకు త్వరలో గుర్తింపు కార్డులు ఇవ్వనున్నామని ఏఎంసీ చైర్మన్ కృష్ణ తెలిపారు. వారందరి గుర్తింపు నెంబర్లను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. నగరంలోని మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే రెండు రైతు బజార్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.

టీమాస్ విమర్శలను ఖండిస్తున్నాం

నగరంలో గురువారం జరిగిన టీమాస్ ఐక్య వేదిక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై నేతలు చేసిన విమర్శలను ఖండిస్తున్నామని ఏఎంసీ చైర్మన్ గుండాల కృష్ణ అన్నారు. శుక్రవారం తనచాంబర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి బీసీలకు అన్నివిధాలుగా సహకరిస్తోందని, ప్రత్యేకంగా కమిషన్ వేసి నిధులు కేటాయిచిందని అన్నారు. ఈ సమావేశంలో టీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, సతీష్, విమల్ ప్రసాద్ పాల్గొన్నారు.

కోదండరాం అరెస్ట్ అప్రజాస్వామికం

- ఎన్డీ ఆధ్వర్యంలో ఆందోళనలు
- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న పీవైఎల్, పీడీఎస్‌యూ నేతలు

అర్బన్: టీజేఏసీ నేత ప్రొఫెసర్ కోదండరాం నిర్వహిస్తున్న స్ఫూర్తి యాత్రను అడ్డుకోవటం అప్రజాసామికమని సీపీఐ ఎంఎల్ (ఎన్డీ) నేతలు తీవ్రంగా ఖండించారు. కామారెడ్డి జిల్లా బిక్నూర్‌లో కోదండరాం యాత్రను పోలీసులు, స్థానిక టీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి అడ్డుకోవడం శోచనీయమని ఆరోపిస్తూ శుక్రవారం నగరంలో ఆందోళన నిర్వహించారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆందోళనలో పీవైఎల్, పీడీఎస్‌యూ, ఎన్డీ నాయకులు పాల్గొన్నారు

అరెస్ట్ అప్రజాస్వామికం..

నీళ్ళు, నిధులు నియామకాల కోసం శాంతియుత ఉద్యమం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ కోదండరాంను టీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఎ ోలీసులు అడ్డుకోవటం అప్రజాస్వామిక చర్య అని ఎన్డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. బం గారుతెలంగాణలో ప్రజాఉద్యమాలను నిర్వహించే స్వేచ్ఛ కూడా లేదా అని ప్రశ్నించారు. నిరంకుశ చర్యలను ప్రభుత్వం మానుకోవాలన్నారు.

టీజేఏసీ ఆధ్వర్యంలో..

మయూరి సెంటర్: తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరవీరుల స్ఫూర్తి యాత్రను కామారెడ్డిలో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నగరంలో జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం జేఏసీ నగర చైర్మన్ తమ్మిశెట్టి రాము అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఎస్. పాపారావు, టీవీవీ అధ్యక్షుడు కృష్ణారావు, బీసీ సబ్ ప్లాన్ జిల్లా కన్వీనర్ వై. వినయ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీజేఏసీ జిల్లా కన్వీనర్ భద్రునాయక్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సైదులు, వీరన్ననాయక్, హనుమంతు, చిర్రా రవి, రమేష్, వీరు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌కు సన్మానం

ఎడ్యుకేషన్: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేసి డిప్యూటీ కమిషనర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న శ్రీనివాస్‌ను శుక్రవారం డీఈవో విజయలక్ష్మీబాయి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించారన్నారు. ఉద్యోగోన్నతి పొంది వెళ్లడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవో ఆర్గనైజింగ్ సెక్రటరీ జీఎస్ ప్రసాద్, ఓపెన్ స్కూల్ మురళీకృష్ణ, స్టాఫ్ సెక్రటరీ రమేష్, సిబ్బంది ఏపీవో శ్రీనివాస్, జావీద్, మూర్తి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న డీఈవో కార్యాలయ సిబ్బంది

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

పీడీఎస్‌యూ ఆందోళన .. ● నగరంలో భారీ ప్రదర్శన



నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

అర్బన్: గురుకుల విద్యాలయాల్లో సమస్యలు పరిష్కరించి, నాణ్యమైనవిద్య అందించాలని డిమాండ్‌చేస్తూ.. పీడీఎస్‌యూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా శుక్రవారం నగరంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నాచౌక్‌లో ధర్నాచేశారు. అనంతరం పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేశామని గొప్పగా ప్రకటిస్తున్న ప్రభుత్వం.. వాటిలో సదుపాయాలను కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో గురుకుల విద్యాలయాల్లోని సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఉపాధ్యాయుల కొరత, గదులు, భవనాల కొరతతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం కూడా అందించటంలేదని తమ పరిశీలనలో తేలిందన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఆందోళనలో జిల్లా నాయకులు శరత్, సురేష్, ఆజాద్, మహిరున్నీసాబేగం తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

● ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మి

కామేపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలల్లో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని పండితాపురం గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యకర్తలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పిల్లలకు అనుగుణంగా బోధనపద్ధతులను పాటించాలన్నారు. బాధ్యతతో కార్యకర్తలు పనిచేసినప్పుడు ప్రజల గుర్తింపు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పార్వతి, వెంకటమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన టాస్క్‌ఫోర్స్ సీఐలు

క్రైం: టాస్క్ ఫోర్స్ సీఐలు సదానిరంజన్, ఆంజనేయులు శుక్రవారం తమ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు టాస్క్‌ఫోర్స్ సీఐగా వ్యవహరించిన కె. శ్రీనివాసరెడ్డి స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ కాగా అటాచ్‌మెంట్ సీఐలుగా ఉన్న వీరిద్దరికీ టాస్క్‌ఫోర్స్‌లో పోస్టింగ్ కేటాయించిన విషయం విదితమే.

ఆరో డివిజన్‌లో మేయర్ పర్యటన

మయూరి సెంటర్: నగరంలోని ఆరో డివిజన్‌లో మేయర్ పాపాలాల్ శుక్రవారం పర్యటించారు. రహదారులను పరిశీలించారు. రస్తోగినగర్, ఖానాపురం పరిధిలో పర్యటించిన ఆయన తెలంగాణతల్లి విగ్రహం సర్కిల్‌ప్రాంతంలో రహదారి వెంట ఉన్న షాపులు, చెత్త షీట్లను తొలగించాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరు మరుగుదొడ్లు ఉపయోగించాలని, డ్రెయినేజీలపై నిర్మించిన ఓపెన్ టాయ్‌లెట్స్ వెంటనే తొలగించాలని సూచించారు. ఆయన వెంట ఏడీ రామన్, హెచ్ భద్రం, కార్పొరేటర్ హనుమాన్ ఉన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	50
వంకాయ	34
బెండకాయ	26
పచ్చిమిర్చి	40
కాకరకాయ	30
బీరకాయ	30
సొరకాయ	10
దొండకాయ	16
పొట్లకాయ	30
దోసకాయ	30
చిక్కుడు	40
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	24
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	64
బీట్‌రూట్	40
ముల్లంగి	40
కంద	60
బీన్స్	64
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	30

- ఖమ్మం స్పోర్ట్స్

నేడు డీవైఎఫ్ఐ మండల మహాసభ

తిరుమలాయపాలెం: డీవైఎఫ్ఐ మండల మహాసభ శనివారం తిరుమలాయపాలెంలో జరుగుతుందని ఆసంఘం నాయకులు మాచర్ల రాజశేఖర్ , మంగపతి, నేర్సుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమహాసభకుమండలంలోని 28గ్రామ పంచాయతీలనుంచి వంద మంది హాజరుకానున్నారనితెలిపారు. ఈమహాసభకు సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కె బషీరుద్దీన్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

కూసుమంచి సమాచారం

తహసీల్దార్	97013 46958
ఎంపీడీవో	94409 06916
సీఐ	94409 04879
ఎస్ఐ	94409 04884
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఎంఈవో	94412 74719
ఏవో	88866 14227
ఏడీఈ ట్రాన్స్‌కో	94408 11530
ఏఈ ట్రాన్స్‌కో	94408 11544
ఏఈ పీఆర్	98492 54242
ఈవోపీఆర్‌డీ	94906 10820
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్	98483 34435

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నేలకొండపల్లి: మండల పరిధిలోని భైరవునిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చెర్వుమాధారం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నేలకొండపల్లి నుంచి చెర్వుమాధారం వెళుతుండగా, చెర్వుమాధారం వైపు నుంచి నేలకొండపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈసంఘటనలో చెర్వుమాధారానికి చెందిన వెంకటేశ్వర్లుకు గాయాలు కాగా ఆటోలో నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం 108లో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

మిస్సింగ్ కేసు నమోదు

నేలకొండపల్లి: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన మేదరమెట్ల నాగరాజు అనే యువకుడు మూడురోజుల నుంచి కనపడటం లేదని యువకుడి తల్లి మేదరమెట్ల గురవమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామచంద్రాపురానికి చెందిన నాగరాజుకు సూర్యాపేట జిల్లా, కోదాడ మండలం కొమరబండకు చెందిన యువతితో వివాహం నిశ్చయమైంది. నాగరాజుకు పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేదని తల్లి ఫిర్యాదులో పేర్కొంది. దీంతో ఈనెల తొమ్మిదినుంచి నాగరాజు కనపడటం లేదని, బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా సమాచారం లభించలేదన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కొణతం సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాన్‌రెడ్డి కుటుంబానికి మాజీ మంత్రి సంబాని పరామర్శ

తిరుమలాయపాలెం: మండలంలోని రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏనుగు జాన్‌రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ పరామర్శించారు. జాన్‌రెడ్డి అనారోగ్యతో బాధపడుతు ఇటీవల మృతి చెందగా వారికుటుంబసభ్యులను సంబాని పరామర్శించారు. ఈప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అబివృద్ధికి జాన్‌రెడ్డి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కనకయ్య, మాజీ సర్పంచ్ గూడరు లక్ష్మీకాంతయ్య, నాయకులు పల్లా వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వంట కష్టాలు..

ప్రభుత్వ పాఠశాలల్లో చెట్ల కిందే వంటలు

వసతుల్లేక ఏజెన్సీల ఇబ్బందులు ● వర్షం వస్తే వర్ణనాతీతం

కూసుమంచి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేందుకు రూపొందించిన మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ ఏజెన్సీలకు ఇబ్బందులు తప్పడం లేదు. సన్నబియ్యం పథకంతో ఒకింత విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తుండగా ఇరుకు గదులు, ఒకింత పెరిగిన వంట పరిమాణంతో ఏజెన్సీలు నానాతంటాలు పడుతున్నా యి. ఉన్నత పాఠశాలల్లో వంటగదులు లేకపోగా, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వంట వండేందుకు గదుల కోసం నా లుగేళ్ల క్రితం ఆర్‌వీఎం మంజూరు చేసిన నిధులు సరిపోలేదు. దీంతో ఆర్‌వీఎం ద్వారా నిర్మించిన గదులు కేవలం సరుకునిల్వకే సరిపోతున్నాయి. ఫలితంగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు తిప్పలు తప్పడం లేదు.

మండలంలో ఇదీ పరిస్థితి

మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకి సరైన వసతుల్లేక ఏజెన్సీలు తిప్పలు పడుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో వంట రూంలు ఉన్నప్పటికీ అవి ఇరుకు గదులు కావటంతో వాటిని ఉపయోగించడంలేదు. మండలంలో 67 పాఠశాలలు ఉన్నాయి. 54 ఏజెన్సీలు విద్యార్థులకు భోజనం వండిపెడుతున్నాయి. 120 మంది పనిచేస్తున్నారు. ప్రతిరోజు భోజనం, కూరలు వండి పెట్టాల్సి రావటంతో పాఠశాలల్లో అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కొన్ని పాఠశాలల్లో మినహా అన్ని పాఠశాలల్లో ఇదేపరిస్థితి ఉంది. వంటకు కట్టెలు ఉపయోగించడంతో



కట్టెల పొయ్యిలపై తిప్పలు



చెట్లకిందే వంటలు చేస్తున్న మహిళలు



నిరుపయోగంగా వంటగది

వాటిని సమకూర్చడం పెద్ద కష్టంగా ఉంది. ప్రభు త్వం చెల్లిస్తున్న డబ్బులు ఏమాత్రం సరిపోవడంలేదని ఏజెన్సీలు వాపోతున్నాయి. ఒకదశలో ప్రభుత్వం గ్యాస్ అందిస్తానని చెప్పినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. గ్యాస్‌పొయ్యిలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని నిర్వహకులు తెలిపారు. తమకష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

వెన్నాడుతున్న అసౌకర్యాలు

మండలంలోని జీళ్లచెరువు, కూసుమంచి, నేలపట్ల, నాయకన్‌గూడెం, లోక్యాతండ, చేగొమ్మ, ఈశ్వరమాధారం, పెరికశింగారం, తదితర పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈపాఠశాలల్లో ఒక్కొక్క గది మాత్రమే వంటగదులు ఉండటంతో వాటిని సరుకులు నిల్వకే ఉపయోగపడుతున్నాయి. దాదాపు అన్ని పాఠశాలల్లోను ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో బయట చెట్ల కింద పొయ్యిలు పెట్టి వంటలు చేస్తున్నారు. దీంతో వర్షాకాలంలో ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక వేళ అకస్మాత్తుగా వర్షంవస్తే అంతా ఇబ్బందే. కట్టెలపోయిల మీద వంట చెయ్యడం ద్వారా పొగ ముసురుకుని గాలి ఆడని పరిస్థితి నెలకొంది. వెంటనే సమస్య పరిష్కరించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

నిధులు మంజూరైనా ప్రారంభం కాని పనులు

మండలంలో ఎనిమిది ఉన్నత పాఠశాలలల్లో వంట గదుల నిర్మాణానికి ఒక్కోదానికి రు.2.40 లక్షలు నిధులు మంజూరయినా.. నేటికి ఏ పాఠశాలలోను నిర్మాణాలు చేపట్ట లేదు. వెంటనే పాఠశాల యాజమాన్య కమిటీ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఆలోచన కన్పించడం లేదు. వెంటనే పనులు ప్రారంభించి గదుల నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు.

న్యూడెమోక్రసీ నేత కిషన్‌రావు కన్నుమూత

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన న్యూడెమోక్రసీ సీనియర్ నేత తాతా కిషన్‌రావు (69)శుక్రవారం మృతిచెందారు. ఆయన కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడరుతు శుక్రవారం మృతిచెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. ఈప్రాంతంలో ఎన్డీ పార్టీవిస్తరణకు అహర్నిశలు కృషిచేవారు. పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. నిత్యం ప్రజాసమస్యల నుంచి పరిష్కారంకోసం పోరాటాలు చేసేవారు. ఆయన మృతిపట్ల ఎన్డీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు బందెల వెంకయ్య, డివిజన్‌నాయకులు రాయల నాగేశ్వరారవు, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు, పార్టీమ ండల కార్యదర్శి ఎం.రాజేంద్రప్రసాద్, కెవాసయ్య, రావూరి లక్ష్మినారాయణ, ఎడ్లపల్లి నవీన్, పి.వెంకటస్వామి, చంద్రశేఖర్, తాతా కిషన్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న పోటు రంగారావు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి: ఎంపీపీ

ఖమ్మంరూరల్: సీజనల్ వ్యా. దుల పట్ల అప్రమత్తంగా ఉం డాలని ఎంపీపీ మేళ్లచెరువు లలిత అన్నారు. రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలు వ్యాపిస్తుంటాయని, వీటిపట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పీహెచ్‌సీ వైద్యులు సైతం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్‌సృజనాగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లలిత

నట్టల నివారణ మందుల పంపిణీ

తిరుమలాయపాలెం: ప్రభుత్వం ఇటీవలగొర్రెల పెంపకందారులకు పంపిణీచేసిన గొర్రెల యూనిట్లకు శుక్రవారం మండల పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా నట్టల నివారణమందులు పనంపిణీ చేవారు. మండల పశువైద్యాధికారి అజ్మీర జగ్గులాల్ గొర్రెల పెంపకందారులకు నట్టల నివారణమందులుపంపిణీ చేవారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు తాగించాలన్నారు. లివర్‌టానిక్‌ను తప్పకుండా గొర్రెలకు తాగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గొర్రెల సొసైటీసంఘం అధ్యక్షుడు పి.మల్సూర్, సిబ్బంది మహేష్‌బాబు, విశాలక్ష్మి, వెంకన్న, పాష, అశోక్ పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి

మంత్రి తుమ్మలకు టీఆర్ఎస్ నాయకుల పరామర్శ



మంత్రి తుమ్మలను పరామర్శించిన మండల టీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం: స్వల్ప అస్వస్థతకు గురై చికిత్స పొంది డిశ్చార్జి అయిన రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారవును శుక్రవారం మండల టీఆర్ఎస్ నాయకులుహైదరాబాదువెళ్లి పరామర్శించారు. మంత్రి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు, టీఆర్ఎస్ మండల నాయకులు సత్తిరెడ్డి, బానోతు పంతులు, బోడ మంచానాయక్, బాషబోయిన వీరన్న, దాసరి నాగయ్య, ఆలస్యం నాగేశ్వరరావు సిరిగద్దె ఉపేందర్, రాములు తదితరులున్నారు.